అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :35 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శుక్రవారం- 07 - నవంబర్- 2025

## నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం - ఆటో, కారు ఢీకొని 16 మందికి గాయాలు

నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం

మోచర్ల జాతీయ రహదారిపై ప్రమాదం

ఆటోను ఢీకొన్న కారు, 16 మందికి

గాయాలు, ఆస్పత్రికి తరలింపు



నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం మోచెర్ల వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటో, కారు ఢీకొని 16మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఉలవపాడు, కావలి ఆస్పత్రులకు తరలించారు. మోచెర్ల వద్ద జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్ బంకులో మిగతా..2లో

## ద్రోణి ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు

నైరుతి బంగాళాఖాతం నుండి ఉత్తర కేరళ వరకు

తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని

విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

ద్రోణి ప్రభావంతో రేపు ఏపీలోని పలు జిల్లాల్లో

వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది.



అమరావతి : ద్రోణి ప్రభావంతో రేపు (శుక్రవారం) ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మిగతా..2లో

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది



2

- డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల
- ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత
- వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న
- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా వదిలిపెట్టేది లేదని అనిత హెచ్చరిక

## చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో
# డేటా ఆధారిత పాలనపై సదస్సు

- సదస్సుకు హాజరైన మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు
- వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరైన జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు
- ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలన్న ముఖ్యమంత్రి



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు హాజరయ్యారు. జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్సు ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని సూచించారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం కూడా అదేనని ఆయన అన్నారు. అందుకు అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించినట్లు వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలని వ్యాఖ్యానించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని మిగతా..2లో

## పత్తి రైతులను ఆదుకోండి'
# కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు లేఖ

18 శాతం వరకు తేమ ఉన్న పత్తిని

అనుపాత తగ్గింపులతో కొనాలి

తడిసిన, రంగుమారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలి: మంత్రి అచ్చెన్నాయుడు



2

అమరావతి : పత్తి రైతుల సమస్యలపై కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుపాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులను ఆదుకోవడంలో కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 18 శాతం వరకు తేమ ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయాలన్నారు. తడిసిన, రంగుమారిన పత్తిని తగిన ధరకు కొనాలని కోరారు. గుంటూరులో ప్రత్యేక సిబ్బందిని నియమించాలన్నారు. రైతులు సమీప మిల్లుల్లో అమ్ముకునేలా మ్యాపింగ్ చేయాలి విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రంలో 2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేయగా 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేసినట్లు వెల్లడించారు. మిగతా..2లో

## జంగిల్ రాజ్ వల్ల బిహార్‌లో జరిగిన అభివృద్ధి శూన్యం' ఆర్జేడీపై ప్రధాని మోదీ ఫైర్

బిహార్ లోని ఆరారియా ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రధాని మోదీ



ఢిల్లి : బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ వేళ విపక్ష ఆర్‌జేడీపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫైర్ అయ్యారు. 15 ఏళ్ల ఆర్‌జేడీ జంగిల్ రాజ్ వల్ల రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. గురువారం రోజు బిహార్‌లోని అరారియాలో ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రసంగిస్తూ నిల్ బటే సన్నాటా అనే పదాన్ని ప్రధాని ప్రయోగించారు. 'సున్నాను సున్నాతో భాగిస్తే ఏమీ మిగలదు' అని దానర్థం. జంగిల్ రాజ్ కాలంలో ఎన్ని ఎక్స్‌ప్రెస్ వేలు, వంతెనలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, టూరిస్ట్ సర్క్యూట్‌లు నిర్మించారు అంటే వచ్చే సమాధానం సున్నా అని మోదీ విమర్శించారు. మిగతా..2లో

## రాష్ట్రంలో నాయకత్వ మార్పులను
# ఖండించిన శివకుమార్

పార్టీ గీతను తాను ఎప్పుడూ దాటబోనని స్పష్టీకరణ

నవంబర్ విప్లవం ఉండదన్న శివకుమార్



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఉప ముఖ్యమంత్రి డీ.కె. శివకుమార్ మరోసారి స్పందించారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు వార్తలను ఆయన ఖండించారు. పార్టీ గీతను తాను ఎప్పుడూ దాటబోనని స్పష్టం చేశారు. 'నవంబర్ విప్లవం' ఉండదని ఆయన తేల్చి చెప్పారు. పార్టీకి ఎల్లప్పుడూ క్రమశిక్షణ కలిగిన సైనికుడిగా ఉంటానని స్పష్టం చేశారు. కర్ణాటకలో సిద్ధరామయ్య, డీ.కె. శివకుమార్ చెరో రెండున్నరేళ్ల పదవీ కాలాన్ని పంచుకుంటారనే ప్రచారం మొదటి నుంచి ఉంది. సిద్ధరామయ్య పదవీ కాలం రెండున్నరేళ్లు ముగియనుండటంతో డీ.కె. శివకుమార్ ముఖ్యమంత్రి పదవిపై దృష్టి సారించారనే వాదనలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆయన మిగతా..2లో

## బిహార్ ఎన్నికల్లో ఓట్లు చోరీకి బీజేపీ యత్నం
# దేశాన్ని జంగిల్ రాజ్‌గా మార్చారు

ఓట్ చోరీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత యువకులపైన ఉందన్న రాహుల్ గాంధీ

యువతకు ఉపాధి కల్పించకుండా మోదీ కోటీశ్వరుల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు.



ఢిల్లి : బిహార్ ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత యువకులపైన ఉందని తెలిపారు. పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రతీ ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి గెలుస్తుందని విమర్శించారు. యువతకు ఉపాధి కల్పించకుండా మోదీ కోటీశ్వరుల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్?పై తీవ్ర స్థాయిలో విరుచుకపడిన మిగతా..2లో

## సెంటిమెంట్ అన్నిసార్లూ
# పనిచేయదు



2లో..

- కేసీఆర్ విషయంలో బీఆర్ఎస్ సెంటిమెంట్ ఏమైందని కోమటిరెడ్డి ప్రశ్న
- జూబ్లీహిల్స్‌లో 30 నుంచి 50 వేల మెజార్టీతో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా
- ప్రభుత్వ పనితీరు చూసే ప్రజలు మద్దతిస్తున్నారని వెల్లడి

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ప్రచారంపై
# సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

- జూబ్లీహిల్స్ బైపోల్ ఉప ఎన్నిక, ప్రచార సరళిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.
- మంత్రులు, నేతలకు బాధ్యతలు అప్పగించి ప్రచార పర్వాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.



మిగతాది 2లో

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ జెండా పాతాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రచార పర్వంలో స్వయంగా రంగంలోకి దిగిన ముఖ్యమంత్రి రేవంత్

## బోరబండలో బండి సంజయ్ సభకు అనుమతి..
## భారీగా కేంద్ర బలగాలు మోహరింపు



హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. బోరబండలో బండి సంజయ్ సభకు పోలీసులు అనుమతి ఇచ్చారు. బోరబండ సైట్-3లో సభకు అనుమతి ఇస్తూ గురువారం సాయంత్రం ఉత్తర్వుల జారీ చేశారు. దీంతో సభా ప్రాంగణంలో మిగతా..2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సర్వేలపై
# కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపెవరిదో సర్వేల్లో తేలడం లేదన్న కిషన్ రెడ్డి
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని వ్యాఖ్య
- నియోజకవర్గ వెనుకబాటుకు బీఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలన్న కేంద్ర మంత్రి



2లో..

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం చివరి దశకు చేరుకున్నప్పటికీ, ఏ పార్టీ గెలుస్తుందనే దానిపై సర్వేల్లోనూ స్పష్టత రావడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతున్నారనే విషయంలో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన వ్యాఖ్యానించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తమ హామీల గురించి ప్రస్తావించడం లేదని, ఇచ్చిన గ్యారంటీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మొదటి పేజీ తరువాయి

## చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో

# డేటా ఆధారిత పాలనపై సదస్సు

వినియోగించుకుందామని పిలుపునిచ్చారు. అంతా కలిసికట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను సాంకేతిక వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగినట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామని అన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరులను వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని అన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. నెలలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అన్నారు. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే..

# వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

అమరావతి : ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో' అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు. యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు. తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు.

## రాష్ట్రంలో నాయకత్వ

# మార్పులను ఖండించిన శివకుమార్

వర్గం నాయకులు కూడా ఆయన ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీ.కె. శివకుమార్ మాట్లాడుతూ, "నవంబర్ విప్లవం ఉండదు, డిసెంబర్ విప్లవం ఉండదు. జనవరి లేదా ఫిబ్రవరిలో కూడా ఏమీ ఉండదు. ఏ విప్లవం వచ్చినా 2028లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ విప్లవం అంటూ ఎవరో కారణం లేకుండా అలా మాట్లాడుతున్నారని అన్నారు. పార్టీ తమకు ఎన్నో బాధ్యతలు అప్పగించిందని తెలిపారు. బీహార్ ఎన్నికల బాధ్యతలను కూడా అధిష్ఠానం తమకు అప్పగించిందని అన్నారు. ఇదితప్ప మరో ఇతర విప్లవం లేదని అన్నారు. తన ఢిల్లీ పర్యటనలో తాను ఎవరితోనూ మంత్రివర్గ విస్తరణ గురించి మాట్లాడలేదని అన్నారు. "నాయకత్వ మార్పు గురించి నేను ఏమైనా చెప్పానా? పార్టీ సూచించిన దారిలోనే నడుస్తాం. సిద్ధరామయ్య ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఢిల్లీ నాయకులు ఏం చెబితే అదే చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.

# ద్రోణి ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు

కోనసీమ, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతం నుండి ఉత్తర కేరళ వరకు తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోస్తా తీరానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఓ ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దాని కారణంగా ఏపీలోని పలు జిల్లాల్లో ఈ రోజు(గురువారం) వర్షాలు పడతాయని వెల్లడించింది. ఈ రోజు కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటించింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సర్వేలపై

# కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. ఉచిత బస్సు పథకం గురించి మాట్లాడుతున్నారని, అన్ని సమస్యలకు అదే పరిష్కారమన్నట్లు వ్యవహరించడం వారి మూర?త్వమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో ఎక్కువ వాటా కేంద్రానిదేనని, ఆ పథకాన్ని ఆపేస్తామని సీఎం ఎలా అంటారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెనుకబాటుకు గతంలో పాలించిన బీఆర్ఎస్ పార్టీ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో ఉండే కనీస అభివృద్ధి కూడా ఇక్కడ కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి కూడా నిధులు లేవని విమర్శించారు. గత ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైందని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత, బీఆర్ఎస్‌పై నమ్మకం లేకపోవడంతో జూబ్లీహిల్స్ ఓటర్లు ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకోలేకపోతున్నారని, ఈ గందరగోళం సర్వేల్లోనూ ప్రతిబింబిస్తోందని ఆయన విశ్లేషించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ప్రచారంపై

# సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

ఓటర్లను తమ వైపు ఆకర్శించే పని పెట్టుకున్నారు. మరోవైపు మంత్రులు, నేతలకు బాధ్యతలు అప్పగించి ప్రచార పర్వాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా జూబ్లీహిల్స్ బైపోల్ ఉప ఎన్నిక, ప్రచార సరళిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఇవాళ జూబ్లీహిల్స్ లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు అందుబాటులో ఉన్న మంత్రులతో రివ్యూ నిర్వహించారు. ఈ సమీక్షలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రచారానికి గడువు మరో మూడు రోజులు మాత్రమే ఉండటంతో ప్రచార పర్వం ఎలా ముందుకు తీసుకువెళ్లాలి అనే విషయంలో సీఎం మంత్రులకు కీలక దిశానిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే విషయంలో సూచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## బోరబండలో బండి సంజయ్ సభకు అనుమతి..

# భారీగా కేంద్ర బలగాలు మోహరింపు

భారీ కేంద్ర బలగాలు మోహరించాయి. కాగా, అంతకుముందు బోరబండలో బండి సంజయ్ నిర్వహించబోయే సమావేశానికి పోలీసులు అనుమతి రద్దు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై బీజేపీ శ్రేణులు మండిపడ్డారు. తొలుత అనుమతిచ్చి రద్దు చేయడం ఏంటని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సాయంత్రం బోరబండలో సమావేశం నిర్వహించి తీరుతామని.. పార్టీ శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బండి సంజయ్ సభకు ఆటంకాలు లేకుండా సహకరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

# సెంటిమెంట్ అన్నిసార్లూ పనిచేయదు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సెంటిమెంట్ రాజకీయాలు అన్ని సమయాల్లో పనిచేయవని, ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేస్తారని ఆయన స్పష్టం చేశారు. 30 నుంచి 50 వేల ఓట్ల భారీ మెజార్టీతో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. "దివంగత నేత పీజేఆర్ చనిపోయినప్పుడు, ఆయన భార్యకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి మూడు గంటలు పట్టింది. అప్పుడు వారి సెంటిమెంట్ ఏమైంది? నిజంగా సెంటిమెంట్ పనిచేస్తే కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనే బీఆర్ఎస్ గెలిచి ఉండేది" అని అన్నారు. ప్రజలు సెంటిమెంట్‌ను నమ్మే స్థితిలో లేరని, ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వ పాలనకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారని, కాంగ్రెస్ పార్టీకే తమ ఓటు అని స్పష్టంగా చెబుతున్నారని వివరించారు.

# పత్తి రైతులను ఆదుకోండి' కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు లేఖ

మొదటి పేజీ తరువాయి



రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం అప్, ఆధార్ ఆధారిత -పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్ల డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ ను రాష్ట్ర తో అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ నుంచి కు రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని సూచించారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా. జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వాతావరణ ప్రభావం వల్ల తేమ శాతం 12 నుండి 18 శాతం వరకు ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయాలని లేఖ లో ప్రస్తావించారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఈ చర్యలు రైతులలో ఉన్న అసంతృప్తిని తగ్గించి, పత్తి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని వెల్లడించారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

### ఉమ్మడి గుంటూరు జిల్లాలో 'మొంథా' నష్టం - నీటమునిగిన వేలాది ఎకరాలు రైతన్నను ముంచిన మొంథా - వేల ఎకరాల్లో పంట నష్టం

పంట చేతికొస్తుందనే సమయంలో దూసుకొచ్చిన మొంథా తుపాను రైతులను కోలుకోలేని దెబ్బతీసిన విషయం విదితమే. ఈ తుపాను రైతులకు తీవ్ర నష్టాలను మిగిల్చింది. రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాల్లో పంటలను ముంచెత్తింది. పైరును నేలకూల్చింది. మొంథా తుపాను ప్రభావంతో వరి చేలు నేలకొరగడంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పొలాల్లో నీళ్లు ఉండటం వరి దుబ్బులు కుళ్లిపోయి, దిగుబడులు పడిపోయే ప్రమాదం ఉండటంతో ఆందోళన చెందుతున్నారు.

# బిహార్ ఎన్నికల్లో ఓట్లు చోరీకి బీజేపీ యత్నం- దేశాన్ని జంగిల్ రాజ్‌గా మార్చారు

మొదటి పేజీ తరువాయి



ఆయన, రాష్ట్ర యువతను కార్మికులుగా మారుస్తున్నారని మండిపడ్డారు. "బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి హరియాణా ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసిందని ప్రపంచానికి చూపించాం. అచ్చం అలాగే బిహార్?లో కూడా ఓట్లు చోరీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని నాకు అనిపిస్తుంది. గత బిహార్? ఎన్నికల్లో కూడా ఓట్లను దొంగిలించారు. ఓట్? చోరీలో నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘం పాత్ర ఉంది. దీనిని అడ్డుకుని రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత బిహార్ యువతపైన ఉంది. మీరందరూ పోలింగ్? బూత్?లో చాలా జాగ్రత్తగా ఉండాలి."

### రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

"బిహార్? అభివృద్ధి పథంలో దూసుకుపోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ఆస్పత్రులు బిహార్?లో స్థాపించాలి. బిహార్? గ్లోబల్? టూరిజం, ఇండస్ట్రియల్? హబ్?గా మారాలి. కానీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్? కుమార్? ఈ పనులను కానివ్వరు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో నీతీశ్? కుమార్? రిమోట్?గా మారడం వల్లే ఏ పని చేయలేకపోతున్నారు. బిహార్ ప్రభుత్వం నీతీశ్? కుమార్? చేతుల్లో లేదు. బిహార్?, దిల్లీ అధికారులతో పాటు ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేతుల్లోనే ప్రభుత్వం ఉంది." అని రాహుల్ గాంధీ అన్నారు.

### 'దేశాన్ని జంగిల్ రాజ్యంగా మార్చారు'

అనంతరం ఆరారియాలో నిర్వహించిన మరో ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ, దేశాన్ని జంగిల్ రాజ్యంగా మార్చారని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై మండిపడ్డారు. నీతీశ్? కుమార్? బిహార్?లోని జంగిల్ రాజ్? గురించి మాట్లాడుతున్నారని, కానీ ప్రధాని మోదీ, షా దిల్లీతో పాటు దేశవ్యాప్తంగా అలాంటి పరిస్థితిని తెచ్చారని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఐటీ దాడులతో పాటు నిరుద్యోగం, విద్వేషాలు రెచ్చగొట్టి దేశంలో జంగిల్ రాజ్?ను సృష్టించారని విమర్శించారు. బిహార్?తో పాటు దేశ ప్రజల మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని అన్నారు.

### 'పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తే ఎన్డీఏ ప్రభుత్వం దిగిపోతుంది'

మరోవైపు బిహార్?లో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తే ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం దిగిపోయి కొత్త సర్కార్ వస్తుందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోరీ ఆరోపణలను ఆమె సమర్థించారు. ఈస్ట్ చంపారణ్?లోని గోవింద్ రాజ్? ప్రాంతంలో ఏర్పాటు చేసిన ర్యాలీ పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బిహార్?లో దాదాపు 65 లక్షల ఓట్లను తొలగించారని, హరియాణా అసెంబ్లీ ఎన్నికల సమయంలో 25 లక్షల ఫేక్ ఓట్లు యాడ్ చేశారని ఆరోపించారు.

# నెల్లూరు జిల్లాలో రోడ్డు ప్రమాదం - ఆటో, కారు ఢీకొని 16 మందికి గాయాలు

మొదటి పేజీ తరువాయి

ఆయిల్ నింపుకుని జాతీయ రహదారిపైకి వచ్చిన ఆటో రోడ్డును దాటుతున్న సమయంలో కారు ఢీకొట్టింది. గాయపడిన వారందరూ కరెడు పంచాయితీ అలగాయిపాలెం గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. లోకేశ్ పర్యటనకు వెళ్లి వస్తుండగా : రోడ్డు ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ పెను ప్రమాదం తప్పింది. ఎవరి ప్రాణాలకూ ముప్పులేదని తెలిసింది. వీరంతా మంత్రి లోకేశ్ పర్యటనకు వచ్చిన టీడీపీ కార్యకర్తలు. జాతీయ రహదారి నుంచి తిరుగు ప్రయాణంలో అప్పి ఆటోలో వెళ్తున్న 12 మంది మహిళలు ఒక డ్రైవర్?కు గాయాలు అయ్యాయి. అందులో నలుగురు మహిళలకు తీవ్ర గాయాలుకాగా వీరిని ఉలవపాడు, కావలి ఆసుపత్రులకు చికిత్స కోసం 108 అంబులెన్స్?లో తరలించారు. అలాగే అప్పి ఆటోను ఢీకొన్న కారులో ముగ్గురికి గాయాలు అయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ప్రమాదంలో కారు, అప్పి ఆటో నుజ్జు నుజ్జు అయ్యాయి. ప్రమాదంపై మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి : రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన పర్యటనకు వచ్చి వెళ్తుండగా గాయపడటం బాధాకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఉలవపాడు, కావలి ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను పరామర్శించేందుకు టీడీపీ నేతలను పంపించారు. కార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రెండు కార్లు ఢీ - ఇద్దరు మహిళలు మృతి : మరోవైపు పల్నాడు జిల్లా పసుమర్రు వద్ద వాడరేవు-పిడుగురాళ్ల రహదారిపై బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బాపట్ల జిల్లా వింజనంపాడు గ్రామంలో బంధువు చనిపోతే పరామర్శించేందుకు వెళ్లిన సాదినేని సుధీర్ బాబు, చెరుకూరి విజయలక్ష్మి, కనపర్తి వరలక్ష్మి, నూతలపాటి సుబ్బారావు, వజ్జా సాహిత్యలు కారులో తిరిగి వస్తుండగా చీరాల వైపు నుంచి వస్తున్న మరో కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు కార్లు నుజ్జునుజ్జు అయ్యాయి. ప్రమాదంలో వింజనంపాడు నుంచి వచ్చే కారులోని ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలోపే ఇద్దరు మహిళలు మృతి చెందారు. మిగిలిన ముగ్గురుని చిలకలూరిపేటలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సంఘటన స్థలాన్ని చిలకలూరిపేట గ్రామీణ ఎస్సై అనిల్ కుమార్ పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. లారీని ఢీకొట్టిన బైక్ - ఇద్దరు యువకులు మృతి : బాపట్ల



పట్టణంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గడియార స్తంభం కూడలిలో వేగంగా వస్తున్న బైక్ లారీని ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందారు. గుంటూరు జిల్లా కొరిటపాడుకు చెందిన షేక్ రిజ్వాన్ (21) చింతల నాని (21) సూర్యలంక బీచ్‌కి వెళ్లారు. అక్కడ బీచ్ మూసివేయడంతో తిరిగి గుంటూరుకి బయలుదేరారు. ఈ క్రమంలో చీరాల నుంచి గుంటూరు వైపు వెళ్తున్న లారీ వెనుక భాగాన్ని బైక్ బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు ఒక్కసారిగా ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జంగిల్ రాజ్ వల్ల బిహార్‌లో జరిగిన అభివృద్ధి శూన్యం' ఆర్‌జేడీపై ప్రధాని మోదీ ఫైర్

మొదటి పేజీ తరువాయి

1990 నుంచి 2005 వరకు సాగిన జంగిల్ రాజ్ వల్ల యావత్ బిహార్ రాష్ట్రం నాశనమైందన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నామనే పేరుతో ఖజానాను ఆర్‌జేడీ లూటీ చేసిందని ఆరోపించారు.

### 'జంగిల్ రాజ్' పార్టీలు వేరు, మోదీ వేరు

'15 ఏళ్ల జంగిల్ రాజ్‌లో కోసీ నదిపై ఎన్ని వంతెనలు కట్టారు ? సున్నా. కనీసం ఒక్కటి కూడా నిర్మించలేదు. అస్సలు రాష్ట్ర ప్రజలను పట్టించుకోలేదు. అప్పట్లో బిహార్‌ను పాలించిన జంగిల్ రాజ్ పార్టీలు తామే అంతిమ పాలకులం అని భావించేవి. కానీ నా దృష్టిలో ప్రజలే సుప్రీం. ఆనాడు రాష్ట్రాన్ని పాలించిన వాళ్లు తమను తాము 'మాయీ-బాప్' అని చెప్పుకునేవారు. తమను తాము చక్రవర్తులు అనుకునేవారు. కానీ మోదీ విభిన్నం. నాకు ప్రజలే మాయీ-బాప్. మీరే నా శక్తి. మీరే నా మార్గదర్శకులు. ప్రజల చేతిలోనే నా రిమోట్ కంట్రోల్ ఉంది. పెద్దసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్లు వేస్తున్న ప్రజలకు నా అభినందనలు. అందరూ తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలి. మళ్లీ తప్పకుండా ఎన్‌డీఏ కూటమే గెలుస్తుంది. రాష్ట్ర ప్రజలంతా ఇదే అనుకుంటున్నారు. రాష్ట్ర ప్రజల స్వప్నాలను, లక్ష్యాలను సాకారం చేయడమే మోదీ పని. ఇది మోదీ గ్యారంటీ' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



### చొరబాటుదారులపై ఆర్‌జేడీ, కాంగ్రెస్ మెతక వైఖరి

'చొరబాటుదారులపై ఆర్‌జేడీ, కాంగ్రెస్ పార్టీలు మెతక వైఖరిని అవలంబిస్తాయి. కానీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం శ్రీరాముడు, ఛఠీ మయ్యాలను ఆ పార్టీలు ఇష్టపడవు. అయోధ్యతో పాటు నిశాద్ రాజ్, మాతా శబరి, మహర్షి వాల్మీకీల పుణ్య క్షేత్రాలను దర్శించేందుకు విపక్ష నేతలు రెడీగా లేరు. వాళ్లకు దళితులు, బీసీలు అంటే ద్వేషం. ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లకు అధికారం వస్తే, వాళ్లు చొరబాటుదారులకు వెనుక తలుపు నుంచి ఎంట్రీ కల్పిస్తారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇదంతా చేస్తారు. కానీ దీని ప్రతికూల ప్రభావం దేశ ప్రజలపై పడుతుంది. భారత పౌరులకు చెందాల్సిన ప్రతీ దానిలో చొరబాటుదారులు వాటాను అడుగుతారు. ఛఠీ మయ్యాపై ప్రజలకు ఉండే భక్తిని ఒక నాటకంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈ ఎన్నికల ఫలితాల ద్వారా బిహార్‌లోని విపక్ష కూటమిలో ఉన్న పార్టీలు ఒకరి తలలను మరొకరు పగలగొట్టుకుంటాయి. ఆర్‌జేడీ, కాంగ్రెస్ మధ్య ఘర్షణ పతాక స్థాయికి చేరింది. ఇప్పుడు వాళ్ల డిప్యూటీ సీఎం అభ్యర్థి కూడా జంగిల్ రాజ్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు' అని ప్రధాని మోదీ చెప్పారు.

# దశాబ్దాల నిర్లక్ష్యం.. కన్నీటి మడుగుగా మారింది!

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 మంది మరణించారు. అయితే ఈ ప్రమాదం వెనక ఎన్నో కారణాలు ఉన్నాయి. కారణాలపై పోలీసు, రవాణా శాఖల అధికారుల దర్యాప్తు మొదలైంది. అసలు ఒక రాష్ట్ర రాజధానికి వెళ్లే 100 కి.మీ. మార్గం, ఒక డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ మీదుగా వెళ్లే రోడ్డు ఇలాగేనా ఉండేది? రోడ్డు కోసం దశాబ్దాల కాలంగా ఎన్నో ఆశలతో ఎదురుచూస్తే.. చివరికి ఆ ప్రాంత ప్రజల ప్రాణాలనే పొట్టన పెట్టుకున్నారు. ఏమి చేసి రాజకీయ నాయకులు ఈ పాపాన్ని కడిగేసుకుంటారు? ఇది ప్రాయశ్చిత్తం లేని తప్పు. ఇందుకు కారణమైన వారిని ఎప్పటికీ క్షమించలేని తప్పు చేశారు. ఈ ప్రమాదంలో అస్తిత్వం కోల్పోయి నిర్వీర్యం అయిపోయిన అనాధల పరిస్థితి ఏమిటి? ఏమి చేసి బలి తీసుకున్న ప్రాణాలకు శాంతి చేస్తారు? మొదటి నుండి నాపరాయి.. సిమెంట్.. కందిపప్పు.. ప్రధాన వ్యాపారంగా నిత్యం కొన్ని వేల సంఖ్యలో లారీలు తిరుగుతున్నా.. ప్రజలు గెలిపించుకున్న రాజకీయ నాయకులు మాత్రం దశాబ్దాలుగా రోడ్లు వేయడానికి ఎందుకు నిర్లక్ష్యం? రెవెన్యూ రూపంలో తాండూరు ప్రాంతం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా.. ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు నిషేధమా? మా నాయకులుగా మిమ్మల్ని నమ్మడమే.. మా పాలిట శాపమా? రోడ్డు విస్తరించడానికి వీలుగా.. అడ్డంగా ఉన్న చెట్లను తొలగించడానికి వెళ్తే.. ఒకరు పర్యావరణ పరిరక్షణ కింద కోర్టులో పిటిషన్ వేస్తారు. మనుషుల



ప్రాణాల కంటే మీకు చెట్ల ప్రాణాలు ఎక్కువైపోయాయా? మనుషుల ప్రాణాలే పోతుంటే పర్యావరణ పరిరక్షణ ఇంకెవరి కోసం? ఒక జాతీయ రహదారి అంటే ఎలా ఉండాలి? కానీ ఎన్.హెచ్ 163 ఎలా ఉంది? స్థాయికి మించిన కంకర లోడ్ బరువును అధికారులు పరిశీలించకుండా.. అసలు ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోకుండా రోడ్డు పైకి వదిలేయడం. సమాజంలోని మనుషుల ప్రాణాలకు మౌలిక భద్రత లేదా? అసలు మనుషుల ప్రాణాలకే విలువ లేదా? ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రహదారి నాణ్యతకు దృష్టి పెట్టాలి.

# సంపాదకీయం

## బిహార్ ఓటర్లు కోరుతున్న మార్పు ఏమిటి


'బద్లావ్ తో హెూనా ఛాహియే' (ఒక మార్పు రావాలి) అని తనను తాను 'నాయీ'గా స్వయంగా చెప్పుకున్న ఒక పెద్ద మనిషి అన్నాడు. ఆ వ్యాఖ్యకు ప్రతిస్పందనగా కర్పూరీ ఠాకూర్ గురించి నేను ప్రస్తావించాను. ఆయన ముఖంలో ఆనందరేఖలు విరిశాయి. అయితే తాను, తన కుటుంబలోని 20 మంది ఓటర్లు ఓటు వేసేందుకు ప్రేరణ అయ్యే మార్పు ఏమిటో ఆయన విడమరిచి చెప్పలేదు. 'అబ్ ఆప్ సమ్జ్హా జాయియే' (మీరు మీ అభిప్రాయానికి రావచ్చు) అని ఆయన నిష్కర్షగా అన్నాడు. మార్పు ఏమిటి? ప్రభుత్వం మారడం, పాలనా వ్యవస్థలో మార్పు సంభవించడమే మార్పు అని నేను విశ్వసిస్తున్నాను. బిహార్‌కే కాదు, దేశానికీ ఇటువంటి మార్పు అత్యవసరమని, జరూరుగా జరగాలని భావిస్తున్నాను. అయితే బిహార్ ఓటర్లు ఆకాంక్షిస్తున్న మార్పు బహు విధాలుగా ఉండడంతో పాటు అస్పష్టంగా ఉన్నది. ఉత్తర బిహార్‌లో పక్షం రోజుల పర్యటనతో ఈ వాస్తవం నాకు తెలిసివచ్చింది. మార్పు బహుళత్వం, అస్పష్టత గురించి నా పర్యటనానుభవాలు నన్ను జాగరూకుడిని చేశాయి. సాధారణ ఓటర్ల (అత్యధికులు పురుషులే)తో మాటా మంతీ ద్వారా బిహారీలు బహుళ మార్పులు కోరుతున్నారని, అవి ఒక దానితో ఒకటి పోటీ పడడమే కాకుండా ఘర్షణపడుతున్నాయని కూడా నాకు విశదమయింది. అనేక పరివర్తనలను సాధించవలసిన బృహత్తర బాధ్యతను సున్నిత ప్రజాస్వామిక సాధనమైన ఓటు నిర్వహిస్తోంది. ఆ పరివర్తనలను సంపూర్ణంగా సాధించడంలో ఇప్పటికే చాలా జాప్యం చోటుచేసుకున్నది. మొదటి మార్పు సామాజిక న్యాయం. అగ్ర కులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా సాధించవలసిన సామాజిక విప్లవం. బిహార్ జనాభాలో 11 శాతం కంటే తక్కువగా ఉన్న అగ్ర కులాలవారు సమాజం, ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలపై సంపూర్ణ పెత్తనం చెలాయిస్తున్నారు. పేదలు, నిరుపేదలను సంఘటితపరచడం ద్వారా కుల వ్యవస్థ వెన్ను విరచడాన్ని లక్ష్యంగా చేసుకున్న మండల్ ఉద్యమానికి లాలూప్రసాద్ యాదవ్ నాయకత్వం వహించారు. అయితే ముఖ్యమంత్రి పదవిని ఆయన రెండు పర్యాయాలు నిర్వహించిన తరువాత ఆ సామాజిక విప్లవం నిలిచిపోయింది. పరిపాలన పట్ల అశ్రద్ధ, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఉదాసీనత, అధికారాన్ని ఒక కులం చుట్టూ కేంద్రీకృతం చేసి, కుటుంబ పాలన చేయడంతో లాలూ మూడో పర్యాయం పదవీ కాలం ముగించేనాటికి ప్రభుత్వం మారితీరవలసిన అనివార్యత ఏర్పడింది. సామాజికంగా వెనుకబడిన కులాల, ఆర్థికంగా వెనుకబడిన కులాల, మహా దళితుల మద్దతుతో అగ్ర కులాల ఆధిపత్యం మళ్లీ రాజ్యాధికారాన్ని సాధించుకున్నది. క్రింది స్థాయి సామాజిక శ్రేణులలో ఐక్యత యాదవ్%-% ముస్లిం సంకీర్ణంగా సంకోచించింది (ఇటీవలి కుల గణన ప్రకారం బిహార్ జనాభాలో యాదవులు 14.2శాతం కాగా ముస్లింలు 17.7శాతంగా ఉన్నారు). అగ్రకులాల/ వెనుకబడిన కులాల విభజన మధ్యలో నితీశ్ కుమార్ నిలబడ్డారు. తద్వారా బిహార్ రాజకీయాలలో ఒక కీలక నాయకుడుగా ఆయన ప్రభవించారు. సామాజిక విప్లవం తిరోగమనానికి ఆయన తోడ్పడ్డారు! ప్రస్తుత ఎన్నికలలో ప్రతిపక్ష కూటమి మహాఘట్‌బంధన్ తన సామాజిక సంకీర్ణాన్ని ముస్లిం%-%యాదవ్ సమీకరణ పరిధి నుంచి విస్తృతం చేసేందుకు ప్రయత్నించింది. మల్లాహ్ కులస్తులకు (బిహార్ జనాభాలో 2.6శాతం) ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖేశ్ సహాని నాయకత్వంలోని వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీనిబీ చౌరాసియా, బరాయీ, తంబోలి సామాజిక వర్గాలకు (బిహార్ జనాభాలో 1.7శాతం) ప్రాతినిధ్యం వహిస్తున్న ఐపీ గుప్తా నేతృత్వంలోని ఇండియన్ ఇన్ క్లూజివ్ పార్టీ (ఐఐపీ)కి మహాఘట్ బంధన్‌లో స్థానం కల్పించారు. బిహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా రవిదాసి వర్గానికి (బిహార్ జనాభాలో 5.6 శాతం) చెందిన నాయకుడిని నియమించడం ద్వారా కోల్పోయిన దళిత్ ఓటర్ల మద్దతు కూడగట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ముస్లిం ఓటర్లను సంఘటితపరచడం ద్వారా లబ్ధి పొందేందుకు కూడా ప్రతిపక్ష కూటమి ప్రయత్నిస్తోంది. అయితే ఈ ప్రయత్నాల ద్వారా గత లోక్‌సభ ఎన్నికలలో ఎన్డీఏకు లభించిన 8శాతం ఓట్ల ఆధిక్యాన్ని తగ్గించటం లేదా స్వాయత్తం చేసుకోవటంలో మహాఘట్‌బంధన్ సఫలమవుతుందా అనేది వేచి చూడాలి. ఇక నిలిచిపోయిన రెండో పరివర్తన సుశాసన్ (సుపరిపాలన). అభివృద్ధి సాధనలో నాణ్యమైన ఫలితాలను సాధించవలసిన అవసరం మరే రాష్ట్రంలో కంటే బిహార్‌లోనే అత్యధికంగా ఉన్నది. నితీశ్‌కుమార్ మొదటిసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సుపరిపాలనకు శ్రీకారం చుట్టారు. పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను నిర్విఘ్నంగా అమలుపరిచారు. రహదారుల నాణ్యతలో గణనీయమైన మెరుగుదలను సాధించారు. అయితే ఆ సుపరిపాలనా వెలుగులు ఎంతో కాలం నిలవలేదు. మసకబారిపోయాయి. ప్రజల మద్దతును నిలుపుకునేందుకు నితీశ్ ప్రభుత్వం అనేక గిమ్మిక్‌లు చేసింది. ప్రజల మద్దతును నిలబెట్టుకోగలిగింది గానీ సుపరిపాలనను కొనసాగించడంలో విఫలమయింది. నితీశ్ ప్రభుత్వం పదిహేను సంవత్సరాల క్రితం మంచిరోడ్లను నిర్మించిన విషయాన్ని బిహారీలు ఇప్పటికీ గుర్తు చేసుకొంటున్నారు. నితీశ్ రాక ముందు అన్నీ గతుకుల రోడ్లే కదా అని ఒక వృద్ధుడు వ్యాఖ్యానించాడు. నితీశ్ ప్రభుత్వం మద్యపానాన్ని నిషేధించింది. అయితే దీనికి ప్రజల మద్దతు సంపూర్ణంగా లభించలేదు. కల్తీ మద్యం విక్రయాలు పెరిగిపోయాయి.

## ట్రంప్‌కు 'బ్యాలెట్' షాక్!



తొమ్మిది నెలల క్రితం అధికారంలోకొచ్చింది మొదలు ఇంటా బయటా విపరీత పోకడలతో, వింత నిర్ణయాలతో బెంబేలెత్తిస్తున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు తొలిసారి ఓటర్లు షాకిచ్చారు. ఆయన సోషలిస్టు, కమ్యూనిస్టు అంటూ ఈసడించుకున్న 34 ఏళ్ల యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా మంచి మెజారిటీతో ఎన్నికయ్యారు. మరోపక్క నిరుడు అధ్యక్ష ఎన్నికల్లో డెమాక్రటిక్ పార్టీకి మొహం చాటేసిన వర్జీనియా, న్యూజెర్సీ రాష్ట్రాలు గవర్నర్ ఎన్నికల్లో తిరిగి ఆ పార్టీ వైపు మొగ్గాయి. ఆ రెండు చోట్లా డెమాక్రాట్ల తరఫున పోటీచేసిన మహిళా అభ్యర్థులు మికీ షెరిల్, అబిగైల్ స్పాన్‌బెర్గర్ ఘనవిజయం సాధించారు. క్యాలిఫోర్నియాలో ప్రతినిధుల సభకూ, సెనేట్ సీట్లకూ జిల్లాల హద్దులు నిర్ణయించే పోలింగ్‌లో సైతం డెమాక్రాట్లదే పైచేయి. ఈ లెక్కన వచ్చే ఏడాది ప్రతినిధుల సభకూ, సెనేట్‌లోని కొన్ని స్థానాలకూ జరగబోయే ఎన్నికలపై రిపబ్లికన్లు ఆశ వదులుకోవాల్సి రావొచ్చు. ట్రంప్ దూకుడుతో చేష్టలుడిగిన డెమాక్రటిక్ పార్టీకి ఓటర్లే ఊపిరి పోశారని ఫలితాల సరళి చెబుతోంది. న్యూయార్క్ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని స్థాయిలో 20 లక్షల మందిపైగా ఓటు హక్కు వినియోగించుకోవటమైనా, వారిలో సగంమందికి పైగా మమ్దానీ పక్షాన నిలవటం అయినా అసాధారణం. న్యూయార్క్ వందేళ్ల చరిత్రలో ఆయనది ప్రత్యేకమైన రికార్డు. ముస్లిం కావటం, భారతీయ మూలాలున్న వ్యక్తి అయివుండటం, చిన్న వయసులో కీలక పదవికి చేరుకోవటం రికార్డు. విజేతలు ముగ్గురూ కావడానికి డెమాక్రాట్లే అయినా భిన్న దృక్పథాలున్నవారు. గవర్నర్లుగా ఎన్నికైన షెరిల్, స్పాన్‌బెర్గర్ మధ్యేవాదులు కాగా, మమ్దానీ వామపక్ష భావాలున్నవారు. నమ్ముకున్న మధ్యేవాదాన్ని విడనాడితే తప్ప ఉనికి ఉండబోదన్న ఆందోళనలో డెమాక్రాట్లున్న తరుణంలో మొన్న ఫిబ్రవరిలో మేయర్ అభ్యర్థిత్వం కోసం పార్టీలో జరిగిన పోటీలో మమ్దానీ నిలిచారు. అప్పటికి ఆయనకు నిండా ఒక శాతం ఓట్లు కూడా లేవు. పైగా పోటీపడింది పార్టీలో సంవత్సరాలుగా పాతుకుపోయి, గవర్నర్‌గా ఎంతో అనుభవం గడించిన ఆండ్రూ కూమోతో. కూమోకు ఐశ్వర్యవంతుల దన్నుంది. పైగా రిపబ్లికన్లకూ, డెమాక్రాట్లకూ అనేక అంశాల్లో భిన్నాభిప్రాయాలున్నా యూదుల ఓటు బ్యాంక్‌ను దృష్టిలో ఉంచుకుని ఇజ్రాయెల్‌నే సమర్థిస్తారు. అలాంటి పార్టీలో మేయర్ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ పాలస్తీనాలో ఇజ్రాయెల్ ఊచకోతను వ్యతిరేకించటం, మానవ హక్కుల హననాన్ని నిరసించటం సామాన్యం కాదు. ఆ పని మమ్దానీ చేయగలిగారు. దీంతోపాటు వలసదారులపై ట్రంప్ కత్తిగట్టడాన్ని బాహాటంగా ఖండించారు. ఇదంతా పార్టీకి చేటు తెస్తుందని స్వపక్షంలోనే అనేకులు లబలబలాడారు. కానీ మమ్దానీ దృఢంగా నిలబడ్డారు. కనీస అవసరాలైన తిండిగింజలు, గూడు, ఆరోగ్యం అందుబాటు ధరల్లో ఉండాలన్న నినాదంతో ముందు కెళ్లారు. పార్టీలో తన రేటింగ్‌ను డబుల్ డిజిట్‌కు తీసుకెళ్లారు. సర్వేల్లో సైతం ముందంజలో ఉన్నారు. దీంతో ట్రంప్ బెదిరింపులకు దిగారు. న్యూయార్క్‌కు ఫెడరల్ నిధులు ఆపేస్తాననీ, నగరం సర్వనాశనమవుతుందనీ హెచ్చరించారు. కానీ జనం బేఖాతరు చేశారు. వలసలపై యుద్ధం చేస్తున్న 'మాగా' ఉద్యమకారులు, రిపబ్లికన్లకు వారిదైన 'రెడ్ బుక్' రాజ్యాంగం ఉంది. దాని సాయంతో విశ్వవిద్యాలయాల్లోనూ, రోడ్లపైనా చెలరేగిపోతున్నారు. ఈ ఎన్నికల్లో వారిది చిత్రమైన అవస్థ. ట్రంప్ నేరుగా స్పందించాలా లేదా అన్నది వారు తేల్చుకోలేకపోయారు. సంప్రదాయ ఓట్లు రాలాలంటే ట్రంప్ స్పందించి తీరాలి. తీరా ఓటమి పాలైతే ట్రంప్‌పై రిఫరెండమ్ అవుతుంది. చివరకు ఆయన మమ్దానీపై నిప్పులు చెరిగారు. సొంత పార్టీ అభ్యర్థి సిల్వాను కాదని కూమో వైపు మొగ్గారు. కానీ వ్రతం చెడ్డా ఫలితం దక్కలేదు. అందుకే ఈ ఓటమి పాపం ట్రంప్‌కి చుట్టుకుంది. అధికారం శాశ్వతమని విర్రవీగే దేశ దేశాల పాలకులకూ ఈ ఫలితాలు ఒక హెచ్చరిక. మందబలంతో చెలరేగితే చివరకు అధోగతేనని ఈ ఎన్నికల ఫలితాలు చాటుతున్నాయి. అమెరికాలోని 50 రాష్ట్రాల్లో 30 రాష్ట్రాలు రిపబ్లికన్లకు నీరాజనం పట్టి ఏడాది కాలేదు. ట్రంప్ తన నియంత పోకడలతో దాన్నంతటినీ కాలదన్నుకున్నారు. చేసుకున్నవారికి చేసుకున్నంత!

## ఓటమితో గుణపాఠం చెప్పాలి



2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరిట ప్రజలను మోసం చేసింది. కనిపించని 7వ గ్యారంటీ ప్రజాస్వామ్య పరిరక్షణ అంటూ ఇచ్చిన హామీలు రాజకీయ మాయాజాలం మాత్రమే. రేవంత్ నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సుమారు రెండేండ్లు గడుస్తున్నా హామీలను అమలుచేయడం లేదు. దీంతో పేదలు, బీసీలు, దళితులు, రైతులు, నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు అందరూ అసంతృప్తిలో మునిగారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా ఈ హామీల ఊహాజనితత్వం మరింత స్పష్టమవుతున్నది. కేవలం ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించడమే కాదు, ప్రజల్లోనూ కాంగ్రెస్‌పై అసంతృప్తి అంతకంతకూ పెరుగుతున్నది. ఈ ఉప ఎన్నిక ఒక స్థానిక ఎన్నిక మాత్రమే కాదు, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు ఇచ్చిన 'ప్రమాణ పత్రం'ని ఉప సంహరించుకునే అవకాశంగా భావించాలి. 2023లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి, ముఖ్యంగా బీసీల రిజర్వేషన్‌లో మోసం, విద్యార్థులు-రైతులు-మహిళల సమస్యలు రోజురోజుకు ఎలా పెరిగాయో విమర్శనాత్మకంగా ఆలోచన చేయడం అవసరం. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 'మహాజ్యోతి' పేరుతో ప్రకటించిన హామీలు-రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు భృతి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్.. వెరసి తీరని హామీలుగా మిగిలిపోయాయి. ఉదాహరణకు ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీలు మరిచిపోగా, వారి జీవనోపాధిని సైతం ధ్వంసం చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లింది. బీసీల కులగణనలో జనాభా తగ్గడం మరొక మోసపూరితం. కాంగ్రెస్ హామీ ప్రకారం%ౌ% స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్నారు. కానీ, సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 56 శాతంగా ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 42 శాతానికి పరిమితం చేసి జనాభా లెక్కలు తగ్గించి చూపించడం ఘోరం. ఇది విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీల అభివృద్ధికి అడ్డుకట్ట వేయడమే. సీఎం, డిప్యూటీ సీఎం, ఇతర మంత్రులు 'మా హామీలకు మేము కట్టుబడి ఉన్నాం' అని చెప్పుకొంటున్నారు. కానీ , న్యాయ వివాదాల్లో కాటగలిపి 42 శాతం అమలు చేయకపోవడం బీసీలను మోసగించడమే. విద్యార్థుల విషయంలో కాంగ్రెస్ మరింత క్రూరంగా వ్యవహరిస్తున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా వారిని విద్యకు దూరం చేయాలని చూస్తున్నది. ఖజానాలో డబ్బులు లేవని బుకాయిస్తున్నది. మూడు లక్షల ఆదాయం ఉన్నవారికి ఫీజు రీ యింబర్స్‌మెంట్ చేస్తామని ఇచ్చిన హామీ కూడా ఒట్టి బూటకమేనా? ఈ విషయంలో గప్‌చుప్‌గా ఉండిపోతున్నారు కాంగ్రెస్ పాలకులు. 13 లక్షల మంది విద్యార్థుల ఫీజు డ్యూస్ పెండింగ్‌లో ఉండటం వల్ల వారి భవిష్యత్తు ప్రమాదంలో పడింది. డబ్బు లేదని డిప్యూటీ సీఎం చెప్పడం హాస్యాస్పదం. ఉద్యోగస్థులకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాల హామీ ఇచ్చినా, నిరుద్యోగ భృతి ఇప్పటికీ అందలేదు. అందుకే జూబ్లీహిల్స్‌లో నిరుద్యోగ యువత నిరసనగా ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీలోకి దిగారు. వ్యవసాయ రంగానికి చేతివృత్తులను అనుసంధానం చేసి, మౌలిక సమస్యలు పరిష్కరించకపోవడం రైతులను మరింత కష్టాల్లోకి నెట్టింది. రుణమాఫీ పూర్తి కాలేదు. రూ.2 లక్షల వరకు వేయాలన్న హామీ అలాగే ఉండిపోయింది. లక్ష మంది రైతులు ఇంకా రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. రైతు భరోసా బాకీగానే ఉండిపోయింది. వృద్ధులకు పింఛన్లు పెంచకపోవడం మరొక దగా. వృద్ధులకు ఇచ్చిన హామీలు మరిచిపోయారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రకటించినా, బస్సులు తగ్గించి, టీజీఎస్ఆర్టీసీ గ్రీన్ ట్యాక్స్ పేరుతో పురుషుల నుంచి డబుల్ ఛార్జీ వసూలు చేస్తున్నారు. స్త్రీలకు ఉచిత బస్సు వల్లనే తమకు చార్జీలు పెరిగాయని పురుషులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ అన్ని సమస్యలకు చెక్ పెట్టాలంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించడమే పరిష్కారం. మీ ఓటు ద్వారా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కచ్చితంగా అమలవుతుంది. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, దళితులు, గిరిజనులు, మైనారిటీల సమస్యలు కొలిక్కి వస్తాయి. కాంగ్రెస్ ఊహాజనిత హామీలకు జూబ్లీహిల్స్ 'ఓటు' ఒక గట్టి చెంపదెబ్బ కావాలి. ప్రజలు ఈ అవకాశాన్ని వదులుకోకూడదు. ఇది సామాజిక న్యాయసాధన పోరాటంలో ఓ ముందడుగు.

## వాట్సాప్‌లో కోర్టు ఉత్తర్వు.. బయటపడిన మరో డిజిటల్ మోసం!

'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు నేడు దేశాన్ని కుదిపేస్తున్నాయి. నేరగాళ్లు పోలీసు, సీబీఐ, ఈడీ అధికారుల ముసుగులో డీప్‌ఫేక్ వీడియో కాల్స్, పోలీసు అధికారుల ముసుగులో ప్రజలను బెదిరించి నేరగాళ్లు డబ్బు దోచుకోవడమే కాక ప్రస్తుతం నకిలీ కోర్టు ఉత్తర్వులు సైతం సృష్టిస్తున్నారు. వీరి దాడులు కేవలం ఆర్థిక నష్టం కాకుండా, ప్రజా విశ్వాసంపై దాడిగా మారాయి. ఈ సమస్యను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించడం న్యాయవ్యవస్థ మేల్కొలుపునకు సంకేతం.

### బాల్యంలో మానసిక హింస.. పిల్లలపై దీర్ఘకాల ప్రభావం

రోజుకు వేలల్లో నమోదవుతున్న ఈ మోసాలు కేవలం వ్యక్తిగత విషాదాలు కావు. ప్రజల అజ్ఞానంతో పాటు అప్రమత్తత లోపాన్ని ఆసరాగా చేసుకుని మోసాలు చేస్తు న్నారు. ఈ సమస్య తీవ్రతను, గుర్తించిన సుప్రీంకోర్టు ఇటీ వల ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించి, ప్రభావాన్ని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీ సులు జారీ చేయడమే న్యాయవ్యవస్థ మేల్కొలుపునకు ప్రతీక.

### దశాబ్దాల నిర్లక్ష్యం.. కన్నీటి మడుగుగా మారింది!

### న్యాయమూర్తుల ఉత్తర్వులనే సృష్టించి..

చట్టం పట్ల పౌరులకు ఉన్న గౌరవాన్ని ఆయుధంగా మార్చుకొని నకిలీ ధ్రువపత్రాలు, నకిలీ కోర్టు ఉత్తర్వులతో పౌరుల జీవితకాల పొదుపును లూటీ చేయడం అత్యంత హేయమైన చర్య. హర్యానాలోని అంబాలాలో ఒక వృద్ధ దంపతులను నకిలీ సుప్రీంకోర్టు ఉత్తర్వులతో బెదిరించి రూ. 1.05 కోట్లు కాజేసిన ఉదంతంపై సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది. సుప్రీంకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా ప్రతిధ్వనిస్తున్నాయి. 'న్యాయమూర్తుల నకిలీ సంతకాలతో కూడిన ఉత్తర్వులను సృష్టించడం వ్యవస్థ గౌరవంపై ప్రత్యక్ష దాడిగా పరిగణించబడుతుంది' అని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేరాన్ని కేవలం 'సాధారణ మోసం'గా చూడలేమని, ఇది న్యాయ వ్యవస్థ పునాదులనే కదిలించి, ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీసే తీవ్రమైన వ్యవస్థాగత వైఫల్యానికి సంకేతంగా పరిగణించాలి.

చట్టాలలో అన్నీ ఉన్నా... పట్టించుకున్న వారే సున్నా

ఇది అంతర్జాతీయ సమస్య..

సమస్య పాన్-ఇండియా స్వభావం దృష్ట్యా, దర్యాప్తును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (%జదీ×%)కి అప్పగించేందుకు సుప్రీంకోర్టు మొగ్గు చూపడం ఈ నేరాలకు ఉన్న వ్యవస్థీకృత నెట్‌వర్క్‌ను తెలియజేస్తుంది. ఈ నేరగాళ్లు కేవలం వాయిస్ ఓవర్లతో ఆపడం లేదు, వారు డీప్ ఫేక్ టెక్నాలజీని ఉపయోగించి, న్యాయమూర్తులు లేదా పోలీసు అధికారుల ముఖాలను సృష్టించి, వీడియో కాల్స్‌లో నిజమైన నిర్బంధాన్ని సృష్టిస్తున్నారు. ఒకే ఏజెన్సీ ద్వారా దర్యాప్తు జరిపితేనే నేరాల వెనుక ఉన్న దేశవ్యాప్త, అంతర్జాతీయ ముఠాలను




నిర్మూలించవచ్చు. ఈ ముఠాల వెనుక మయన్మార్, థాయ్‌లాండ్ వంటి దేశాల్లోని అక్రమ సైబర్ సెంటర్లు ఉన్నాయని అటార్నీ జనరల్ నివేదించారు. యువతను ఉద్యోగాల పేరుతో విదేశాలకు రప్పించి, వారి పాస్‌పోర్ట్‌లు లాక్కొని, వారిని 'సైబర్ బానిసలు'గా మార్చి ఈ నేరాలకు పాల్పడటం తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘన. ఈ ముఠాల ఏకీకృత దాడిని ఎదుర్కోవాలంటే, దర్యాప్తు సంస్థల మధ్య పటిష్టమైన సమన్వయం దేశాల మధ్య తక్షణ అంతర్జాతీయ సహకారం తప్పనిసరి.

### వీణ పక్కన బ్యాట్.. స్త్రీ స్వరానికి కొత్త స్వరం

### ఇది కేవలం డేటా ఉల్లంఘన కాదు..

దేశంలోని ప్రస్తుత చట్టాలకు ఈ తరహా అధునాతన మోసాలను ఎదుర్కొనే సామర్థ్యం ఏ మాత్రం లేదు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000, కొత్త భారతీయ న్యాయ సంహిత నిబంధనలు సాంప్రదాయ మోసం, ఫోర్జరీ అంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయి. కానీ, నకిలీ కోర్టు ఉత్తర్వులు, డీప్‌ఫేక్ వీడియో కాల్స్ ద్వారా బెదిరించే ఏఐ ఆధారిత మోసాలు ఈ పాత చట్టం చట్రంలో ఇమడవు. ఐటీ చట్టంలోని సెక్షన్లు కేవలం సైబర్ స్పేస్‌లో జరిగే డేటా ఉల్లంఘనలను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటాయి. కానీ, ఇక్కడ జరిగిన నేరం కేవలం డేటా ఉల్లంఘన కాదు. ఇది రాజ్యాంగ వ్యవస్థ హోదాను తప్పుగా సూచించడం. ఈ సంస్థాగత విశ్వాసాన్ని ధ్వంసం చేసే చర్యలను కేవలం వ్యక్తిగత మోసాలుగా కాక, వ్యవస్థల చట్టబద్ధతపై జరిగిన దాడిగా పరిగణించాలి. కఠినమైన చట్టపరమైన సవరణలు తక్షణమే రూపొందించాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. అంతేకాక, మోసాలు జరిగినప్పుడు బాధితులకు నష్టపరిహారం చెల్లించేలా, విధానాలను వెంటనే అమలు చేయాలి.

పౌరుల జాగ్రత్త ఎంతో అవసరం!

ఈ డిజిటల్ దాడికి శాశ్వత సమాధానం లభించాలంటే, అది ఉమ్మడి కృషి ద్వారానే సాధ్యం. ఈ నేరాలను అరికట్టడంలో ఎవరి బాధ్యత? అన్నది జవాబులేని ప్రశ్నగా మిగిలింది. ఈ సమస్యకు పరిష్కారం రాజ్యం, న్యాయ వ్యవస్థ, పౌరుడి ఉమ్మడి ప్రయత్నం ద్వారానే సాధ్యమవుతుంది. ప్రభుత్వ యంత్రాంగం తక్షణ సహాయం కోసం 1930 సైబర్ హెల్ప్‌లైన్‌ను బలోపేతం చేయాలి. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై అవగాహన ఉన్న కనీసం ఒక అధికారి ఉండేలా చూడాలి. సైబర్ ముఠాలపై నిఘా పెంచడానికి జాతీయ సైబర్ ఇంటెలిజెన్స్ గ్రిడ్ ఏర్పాటును వేగవంతం చేయాలి. ఇక పౌరులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. వారికి కోర్టు/పోలీసు అధికారులమని చెప్పుకునే వ్యక్తులు డబ్బు అడిగినా, వాట్సాప్ కాల్స్‌లో అరెస్ట్ వారెంట్లు చూపించినా, అనుమానాస్పదంగా అనిపించినా వారు నిజమైన అధికారులు కారని నమ్మాలి. వ్యక్తిగత సమాచారం ఇవ్వకుండా, ప్రామాణికతను తక్షణమే ధృవీకరించుకోవాలి. ఈ అంశంపై సుప్రీంకోర్టు జోక్యం ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకాలి. అన్ని రాష్ట్రాలు, కేంద్ర సంస్థలు సమన్వయంతో పనిచేసి, సీబీఐ దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తేనే ఈ 'డిజిటల్ అరెస్ట్' భూతానికి అంతం పలకగలం. లేకపోతే, ఈ నేరగాళ్లు మన వ్యవస్థపై, ప్రజల విశ్వాసంపై నిరంతర దాడి చేస్తూనే ఉంటారు

## ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన పావురానికి యంసిపిఐ(యు) నాయకులు నివాళి



: జూబ్లీహిల్స్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ప్రచారానికి బయలుదేరిన సందర్భంలో పావురం మా ముందే తిరుగుతు అకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోవడం దగ్గర ఇంకో ఒక పావురం చుట్టూ తిరగడం మనస్సు ను దిగ్భందికి గురిచేసింది. చాలా బాధాకరమైన విషయం. మనుషులే కాకుండా పక్షులకు ప్రేమ ఉంటుంది. యం సి పి ఐ (యు) పార్టీ నడిగడ్డ తండా గ్రామ కమిటీ తరుపున సభ్యులు సంతాపాన్ని తెలియజేశారు. పావురానికి ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పించారు నివాళులర్పించన వారి లో యం సి పి ఐ (యు )పార్టీ నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్, దేవనూర్ లక్ష్మి, షేక్ గౌసియా బేగం, ముఖేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు 26వేల రూపాయలు అమలు చేయాలి.



బోరబండ : తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్: కే.ఏసురత్నం, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వనపల్లి జైపాల్ రెడ్డి ఈరోజు బోరబండ ప్రాంతంలో కళ్యాణ్ నగర్ లోని పారిశుద్ధ్య కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులందరినీ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులనీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులకు కనీస వేతనాలు 26వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు. గతంలో ఉన్నటువంటి జిహెచ్ఎంసి కమిషనర్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, పారిశుద్ధ్య పనులు విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సంవత్సరానికి 15 క్యాజువల్ లీవులు ఇవ్వాలని జోనల్ కమిషనర్లకు మరియు సర్కిల్ కమిషనర్ లకు సర్కులర్ నెంబర్:632//2014/194, తేది:10/07/2024 గ్రేటర్ కమిషనర్ పంపడం జరిగింది. ఈరోజు వరకు కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్నారు. కార్మిక చట్ట ప్రకారం రావలసిన క్యాజువల్ లీవులు కూడా అమలు చేయకపోవడం నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.మున్సిపల్ లో పనిచేసే కార్మికులందరూ బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి కార్మికులు ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గానికి చెందిన కార్మికులు విధులు నిర్వహిస్తారు. ఈ యొక్క కార్మికులకు పండుగ, జాతీయ సెలవులు కూడా అమలు చేయకపోవడం కార్మిక చట్టాలని తుంగలో తొక్కుతున్నారని అధికారులపై మండిపడ్డారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే వచ్చేనెల మున్సిపల్ కార్మికుల సమస్యల మీద ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, రేణుక, కృష్ణ, రుక్మిణి,కొమురమ్మ, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గజదొంగ కేటీఆర్ ఫోటోలు బస్ స్టాండ్,పోలీస్ స్టేషన్ లలో పెట్టాలి.

ఈటీ నరసింహ

సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి.



జూబ్లీహిల్స్ : కమ్యూనిస్టు పార్టీ హైదరాబాద్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ కృష్ణానగర్ శ్రీ లక్ష్మీనరసింహ నగర్ ఇంద్రానగర్ ఏరియాలో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈటీ నరసింహ మాట్లాడుతూ కేటీఆర్ అహంకారంతో నవీన్ యాదవ్ ను రౌడీషీటర్ అంటూ అవమానపరచే చర్యలని తెలంగాణ సమాజం ఖండించాలని విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ నగర చరిత్ర తెలియని కేటీఆర్ అడ్డగోలుగా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు. కుస్తీ పహిల్వాన్లను రౌడీలుగా చిత్రీకరిస్తే తెలంగాణ సమాజం క్షమించదు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వం లో మంత్రి గా ఉన్న కేటీఆర్ లక్ష కోట్ల దోపిడికి పాల్పడిన గజదొంగా అని అన్నారు. స్వయంగా కేసీఆర్ కూతురు కవిత వారి అవినీతి బాగోతాన్ని బట్టబయలు చేస్తూ అనేక సందర్భాల్లో మీడియా ముందు ప్రస్తావించారని గుర్తు చేశారు. కేటీఆర్ తన మాట తీరు మార్చుకోకపోతే కచ్చితంగా అన్ని బస్టాండ్లలో పోలీస్ స్టేషన్లో నీ ఫోటోలు పెట్టాలనే డిమాండ్ చేయాల్సివస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటాడు. అన్ని వర్గాలతో మంచి సంబంధాలు కలిగిన వ్యక్తి. విద్యావంతుడు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న చరిత్ర ఉన్నది. ఇలాంటి వ్యక్తిని జూబ్లీహిల్స్ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉన్నదని గుర్తు చేశారు. గత వారం రోజులుగా సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ముద్రించిన కరపత్రాలు తీసుకొని ఇంటింటికి పార్టీ శ్రేణులను కదిలించి ప్రచారం నిర్వహిస్తున్నది. హైదరాబాద్ నగరంలో అభివృద్ధి జరగాలంటే కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్,కార్యవర్గ సభ్యులు ఎస్.ఛాయాదేవి,జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్ కాంపల్లి శ్రీనివాస్ మామిడి చెట్ల వెంకటస్వామి, కౌన్సిల్ సభ్యులు మహమూద్, కొమురెల్లి బాబు,చెట్టుకింది శ్రీనివాస్,బాలకృష్ణ, అనిల్,నరసింహ,గౌస్,అరుణ్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## కేఓసిగని ఇంచార్జిమేనేజర్ ఏఐటియూసి మెమోరండం




నవంబర్ 6 టేకులపల్లి:ఎఐటియుసి గుర్తింపు సంఘం ఆద్వర్యంలో ఈరోజు ఉదయం ఏడు గంటలకు కెఓసి పిట్ కార్యదర్శి మాలొత్ హరిసింగ్ అద్యక్షతన కార్మికులు నాయకులు కేఓసి మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఇంచార్జి మేనేజర్ ఉండం బ్రహ్మం గారికి సమస్యలతొ కూడిన వినతిపత్రం అందజేశారు అనంతరం బ్రాంచ్ సహయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కార్మిక సమస్యలు పరిష్కరించాలని, తక్షణమే మెడికల్ బోర్డును ప్రారంభించాలని,కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని, అలవెన్స్ ( పెర్క్స్) పై పన్నును కోల్ ఇండియా మాదిరిగా మనకు కంపెనీ చెల్లించాలని, మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ ఉద్యోగులను వెంటనే నియామాక పత్రాలు ఇవ్వాలని, మారుపేరులతో ఉద్యోగం చేస్తున్న వారి సమస్యను పరిష్కరించి వారికి అవకాశం కల్పించాలని,డిస్మిస్ అయిన ఉద్యోగులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని,ఎన్నో రోజుల నుంచి పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను తక్షణమే నిర్వహించాలన వారు యాజమాన్యంను డిమాండ్ చేశారు ది08-11-2025 శనివారం సాయంత్రం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నామని కార్మికులు అధిక సంఖ్యలో అని పాల్గొనాలని పిలుపు ఇచ్చారు ఈకార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి మాలొత్ హరిసింగ్, సహయ కార్యదర్శి షెక్ సర్వర్, జిఎ శ్రీనివాస్, బాలుకుమార్, శ్యామ్ సుందర్, కనకరాజు, వెంకటనర్సయ్య, హిరలాల్, రేవంత్, ఇబ్రహీం,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో రూ.5.5 కోట్ల దురాక్రమిత పంచాయతీ స్థలాన్ని స్వాధీనం చేసుకోరా ?

పేటలో ఫేక్ రిజిస్ట్రేషన్తో 420 గజాల

పంచాయితీ పబ్లిక్ స్థలం కబ్జా ?

కోట్లకు కక్కుర్తిపడి అడ్డగోలు దందాలతో

రెచ్చిపోతున్న రియల్టర్లు

కొంత మంది పెద్దల

అండదండలతో విద్యుత్ మీటర్ కు

నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం


నిండా మునిగిన తర్వాత అసలు విషయం తెలుసుకున్న

పంచాయతీ పాలనాధికారులు

ఎట్టకేలకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన

పంచాయతీ అధికారిక గణం



పాయకరావుపేట, **(అక్షర విజేత):** :అనకాపల్లి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేట రూరర్బన్ పంచాయతీలో భూములు,ఇళ్ల స్థలాల ధరలు పెరిగే కొద్దీ ఫేక్ రిజిస్ట్రేషన్లు పెచ్చు పెరుగుతున్నాయి. పట్టణంలో ఎక్కడైనా పంచాయితీ పబ్లిక్ స్థలం




కనిపిస్తే చాలు రాత్రికి రాత్రే దానికి అడ్డగోలు రిజిస్ట్రేషన్లతో బోగస్ దస్తావేజులు (డాక్యుమెంట్లు) తయారైపోతున్నాయి కోట్లకు కక్కుర్తిపడిఅడ్డగోలు దందాలతో రియల్టర్లు రెచ్చిపోతున్నారంటే పట్టణంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూసిన వారికి ఎవరికైనా అర్థం కాక తప్పదు.ఇదే కోవలో పేట పట్టణం సహా విశాఖ పట్టణానికి చెందిన ఇద్దరు బడా రియల్టర్లు పేట పట్టణానికి చెందిన ఒక వ్యాపారి 15 నెంబర్ ప్లాట్ ను ఇటీవలకొనుగోలు చేసుకున్న విషయం తెలిసిందే. మరలా అదే స్థలం నెంబర్ తో మరోసారి బోగస్ రిజిస్ట్రేషన్ కు తెగబడి రూ.5.5 కోట్ల విలువగల 420 గజాల పంచాయితీ పబ్లిక్ స్థలాన్ని అడ్డగోలుగా కొట్టేయడానికి ప్రయత్నించారంటే రియల్టర్ల అతి తెలివి దందా ఏ విధంగా ఉందో ఎవరైనా ఇట్టే అర్థం చేసుకోవచ్చు.అడ్డదాలో బోగస్ రిజిస్ట్రేషన్ చేసుకున్న ఈ ఆక్రమిత స్థలానికి కొంత మంది పెద్దల అండదండలతో తమ అత్యుత్తమ పలుకు బడిని ఉపయోగించి విద్యుత్ శాఖ కార్యాలయం (ఏపీ ఈపీడీసీఎల్) నుంచి ఆక్రమిత స్థలానికి నిరుభ్యంతర ధృపత్రం (ఎన్ఓసి) సంపాదించి విద్యుత్ మీటర్ కూడా వేయించేశారంటే ఈ బడా బాబుల ఆగడాలు ఏ మేరకు ఉన్నాయో ఎవరైనా ఇట్టి అర్థం చేసుకోవచ్చు.చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా నిండా మునిగిన తర్వాత విషయం తెలుసుకున్న స్థానిక పంచాయతీ ఇంచార్జ్ ఈవో,డిప్యూటీ ఎంపీడీవో కుంచె దేవిడ్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఎట్టకేలకు కబ్జాకు గురైన పంచాయితీ పబ్లిక్ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయడం గమనార్హం.ఇక దురాక్రమణల దందా కథాకమామిషు విషయానికి వస్తే, పేట పట్టణానికి చెందిన పెద్దిరెడ్డి సూర్యకాంతం 1985 మార్చి 15న ఇదే గ్రామంలో గల సర్వే నెంబర్ 132-3బి లోని 1.74 ఎకరాలలో లేఅవుట్ కు అప్పట్లో పంచాయతీ అనుమతుల కోసం దరఖాస్తు చేశారు. ఈ లేఔట్ విషయమై తీర్మానం నెంబర్ 188 తో సదరు పంచాయతీ పాలకవర్గం 1985 మార్చి 15న తీర్మానం ఆమోదించింది. దరిమిలా ఈ సర్వే నెంబర్ లోని 1.74 ఎకరాల విస్తీర్ణాన్ని ఇళ్ల స్థలాలకు అనుమతిస్తూ అప్పటి పంచాయతీ కార్య నిర్వహణ అధికారి 1985 జూన్ 10 తేదీన ఉత్తర్వులు జారీ చేశారు.దీనిపై భూమి యజమాని సూర్యకాంతం అప్పట్లో ఈ భూమికి ఇంజనీరింగ్ ప్లాన్ అనుమతులు ప్రకారం 15 ప్లాట్లు మాత్రమే కేటాయిస్తూ, మధ్యలో రెండు రహదారులను లేఅవుట్ ప్లాన్ లో ఏర్పాటు చేస్తూ పంచాయితీ లేఅవుట్ రూపొందించారు. ఈ లేఔట్ లో ఎటువంటి నెంబరు కేటాయించకుండా తూర్పు భాగాన 420 గజాలను పంచాయతీ పబ్లిక్ స్థలంగా కేటాయిస్తూ లేఅవుట్ ప్రణాళికను క్రమబద్ధీకరించారు. దీనిపై కొంతమంది స్వార్థపరులు,బడా రియల్టర్లు 5.5 కోట్లు విలువ కాగల 420 గజాల విస్తీర్ణం ఉన్న పంచాయతీ స్థలాన్ని అడ్డగోలుగా కొట్టేయడానికి ఓ కన్నేసి కూర్చున్నట్లుగా పట్టణ వాసుల కథనం బట్టి తెలుస్తోంది. ఈ లేఅవుట్లో సర్వే నెంబర్ 132-3బి లోని 15వ నెంబర్ ప్లాట్ లో కేటాయించిన 552 గజాల స్థలాన్ని 2010 క్రితం పేట పట్టణానికి చెందిన ఒక వ్యాపారి కొనుగోలు చేసుకొని దరిమిలా రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారు. దాని పక్కనే ఉన్న 420 గజాల పంచాయితీ స్థలాన్ని ఏదో విధంగా కొట్టేయడం కోసం మాటువేసి కూర్చున్న ఈ పెద్ద మనుషులిరువురు మరలా అదే (15వ) నెంబర్ ప్లాట్ పేరుతో ఇద్దరు బడా రియల్టర్లు 561.11 గజాల విస్తీర్ణంతో 9.11 గజాల స్థలాన్ని పెంచుకొని బోగస్ రిజిస్ట్రేషన్ దాక్యుమెంట్ నెంబర్ 3070/2013 తో అధికారులను ఏదో విధంగా కిందా మీదా పెట్టి నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 2013 జూలైలో 11న అడ్డదారిలో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించు కొన్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ జరిగిన 15వ నెంబర్ ప్లాట్ కే మరలా మరో మారు రిజిస్ట్రేషన్ చేయించగలిగారంటే ఈ రియల్టర్ల పలుకుబడి ఏంటో ఎవరైనా సులభంగా అర్థం చేసుకోవచ్చు.ఈ బోగస్ రిజిస్ట్రేషన్ కు అన్నీ బాగా నప్పించుకోగలిగినా ఒక్క సరిహద్దుల దగ్గరికి వచ్చేసరికి ఈ మేధావులు తూర్పు దిక్కున ఈ లే అవుట్ లో లేని 16 నెంబర్ ప్లాట్ ఉన్నదని తప్పుడు క్రియేషన్ తో అడ్డుగా బుక్ అయిపోయినట్లు తెలుస్తోంది. ఎవరో కొనుగోలు చేసుకున్న 15వ నెంబర్ ఫ్లాట్ కు మరోసారి అదే ఫ్లాట్ పేరుతో బోగస్ రిజిస్ట్రేషన్ చేయించిన ఈ అపర మేధావులు ఈ స్థలానికి ఉత్తరాన 12వ నెంబర్ ఫ్లాట్,పడమర 16 నెంబర్ ఫ్లాట్,దక్షిణ బాగాన్న జిఎన్ టి రోడ్డు ఉన్నట్లుగా రిజిస్ట్రేషన్ చేయించి తమ అతి తెలివిని నిరూపించుకున్నట్లు పట్టణ వాసులు చెబుతున్నారు.ఇక కొసమెరుపునకు వస్తే, ఆ లేఔట్ లో యజమానురాలు సూర్యకాంతం అప్పట్లో స్థానిక పంచాయితీకి పబ్లిక్ స్థలంగా కేటాయించిన 420 గజాల స్థలాన్ని అడ్డగోలుగా ఆక్రమించి కోట్లు కొట్టేయడం కోసం పంచాయితీ,రెవెన్యూ, అధికారులు సహా పట్టణ ప్రజలను ఈ విధంగా బురిడీ కొట్టించారంటే ఈ పెద్ద మనుషులు ఎంత ఘనులో ఈ కథా కమామిషు విన్నవారికి ఎవరికైనా అర్థం కాక తప్పదు.ఈ విధంగా కోట్లాది రూపాయలు విలువైన



పంచాయితీ పబ్లిక్ స్థలాలు పరుల పాలవుతున్నా పంచాయతీ అధికారులు, పాలకులు సహా పట్టణ పెద్దలు వెర్రి చూపులు చూస్తున్నారే తప్ప ఇసుమంత కూడా పట్టించుకో లేదన్న విమర్శలు పట్టణ వాసుల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఈ నియోజకవర్గంలో రాజ్యమేలుతున్న రాష్ట్ర హోం శాఖ మంత్రి సహా జిల్లా అధికారి యంత్రాంగం,పంచాతీ పాలనాధికారులు మాట వరసకైనా పట్టించుకోకపోవడం పట్ల ఏం చేయాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో పట్టణవాసులు కొట్టుమిట్టాడుతున్నారు. దీనిపై అధికార పాలక పక్షం నేతలు, పంచాయితీ పాలకులు, పట్టణ పెద్దలు, పాలనాధికారులు ఏనిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దాం!

## ఆరోగ్య సంపదను పెంచుకోవాలి.! డాంఎం అనూష




మంగళగిరి- **(అక్షర విజేత):** రత్నాల చెరువులో స్థానిక నిర్మల కాలేజీ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక శిబిరంలో విద్యార్థుల సేవలు కొనసాగుతున్నాయి. ఆరవ రోజైన గురువారం మన ఆరోగ్యం-మన సంపద అనే అంశంతో శిబిరంలో పేదలకు ప్రాథమిక వైద్య సేవలు అందించారు. ముఖ్య అతిథులుగా మంగళగిరి ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, ఎంటీఎంసీ అసిస్టెంట్ కమిషనర్ పీ శ్రీనివాసరావు హాజరయ్యారు. వైద్య శిబిరాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవటం అభినందనీయమన్నారు. మనిషి తాను ఏమి సాధించాలన్న ఆరోగ్యం ప్రధానమని, ఆస్తి కంటే ఆరోగ్య సంపద పెంచుకోవాలన్నారు. గ్రామీణ, పట్టణ శివారు ప్రాంతాలలోని మురికివాడలలో ఎన్ఎస్ఎస్



క్యాంపులు నిర్వహిస్తూ ఆయా ప్రాంత ప్రజలను ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విభాగం సేవలను ఆమె ప్రశంసించారు. అసిస్టెంట్ కమిషనర్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏంటీఎంసీ పరిధిలో చేసే సేవా కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మా కాలేజీ అండ్ ఫార్మసీ ప్రాక్టీస్ శాఖధిపతి డాక్టర్ షేక్ ఫైజర్ అలీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు, స్టూడెంట్ కో ఆర్డినేటర్లు ఎం బిందు ప్రియ, కే కీర్తి, ఎమ్ మానస తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావులను ఎన్ఎస్ఎస్ విభాగం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

## ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్ ఘటనపై సబ్ కలెక్టర్ సంజనా సిన్హా స్పందన



మంగళగిరి- అక్షరవిజేత: అమరావతిలోని మంగళగిరి మండలం నీరుకొండ పరిధి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ హాస్టల్లో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై గుంటూరు జిల్లా సబ్ కలెక్టర్ సంజనా సిన్హా విచారణ చేపట్టారు. నేరుగా ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలోని మెస్ ను, పరిసరాలను తనిఖీ చేశారు. ఫుడ్ పాయిజన్ కు గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం ఆమె మంగళగిరి తహసిల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 300 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురైనట్లు విచారణలో వెల్లడైందని ఆమె తెలిపారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై వాస్తవాలను నిర్ధారించి, చర్యలకు ఉపక్రమించేందుకు జిల్లా కలెక్టర్ ఆరుగురితో కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. తెనాలి సబ్ కలెక్టర్, ఎడ్యుకేషన్ ఆర్జెడి, డీఎస్ఓ, ఫుడ్ ఇన్స్పెక్టర్, డి.ఎస్.పి తో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో కొంత మందికి డయేరియా లక్షణాలు, మరికొందరికి వాంతులు, విరోచనాలు, కడుపులో నొప్పి ఉన్నట్లు వైద్య బృందాలు నిర్ధారించాయి" అని అన్నారు.ఈ ఘటనకు కారణం ఏమిటి అన్నది ఖచ్చితంగా తెలుసుకునేందుకు పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది అని అన్నారు. సిఆర్డిఏ పరిధిలోని గ్రామాల నుంచి సరఫరా అవుతున్న నీటి వలన సమస్య తలెత్తిందా అనే కోణంలో కూడా విచారిస్తున్నామన్నారు. ఆహారం, ఆహారం ఉండేందుకు వినియోగిస్తున్న నీరు, త్రాగు నీరు శాంపిల్స్ ను సేకరించి ప్రయోగశాల కు పంపినట్లు చెప్పారు. వీటిలో ఎక్కడ లోపం తలెత్తిందో గుర్తించే పనిలో కమిటీ సభ్యులు నిమగ్నమయ్యారని ఆమె పేర్కొన్నారు. యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు ఆర్వో వాటర్నే సరఫరా చేస్తున్నట్లు తెలియజేసింది అని వివరించారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని అన్నారు. పూర్తి నివేదిక అందిన వెంటనే నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు.

## ఫుడ్ బాగాలేని మాట వాస్తవమే డి ఎం అండ్ హెచ్ ఓ విజయలక్ష్మి



మంగళగిరి **(అక్షర విజేత)** : ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఆహారం బాగాలేని మాట వాస్తవమేనని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి మీడియాకు తెలిపారు. అమరావతిలోని మంగళగిరి మండలం నీరుకొండ పరిధి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఫుడ్ పాయిజన్ కారణంగా 300 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అధికారులు గురువారం యూనివర్సిటీని సందర్శించి, వంట గది, పరిసరాలను తనిఖీ చేశారు. తనిఖీ నిర్వహించిన అనంతరం యూనివర్సిటీ గేటు బయట ఆమె మీడియాతో మాట్లాడారు. గత నెల 29 వ తేదీ నుంచి సరఫరా చేస్తున్న ఆహారం తిన్న తర్వాత విద్యార్థులు అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్నట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. ఫుడ్, వాటర్ శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపామని అన్నారు. గతంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై తమకు సమాచారం రాలేదని పేర్కొన్నారు. ఇకపై తనిఖీలు నిర్వహిస్తుంటామని ఆమె స్పష్టం చేశారు.

### మీడియాకు నో ఎంట్రీ

ఎస్ ఆర్ ఎమ్ విశ్వవిద్యాలయం లో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్న ఘటన తాలూకు దృశ్యాలను చిత్రీకరించేందుకు మీడియాను యాజమాన్యం లోనికి అనుమతించలేదు. గేటు బయట వేచి ఉండి న్యూస్ కవరేజ్ చేయవలసి వచ్చింది. పలు శాఖల అధికారులు వేరువేరుగా విశ్వవిద్యాలయాన్ని సందర్శించి తనిఖీలు నిర్వహించే ప్రక్రియ కొనసాగుతోంది.

## పట్టణ మండల అధ్యక్షులదే అధికారం

బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి



తాడేపల్లిగూడెం, **(అక్షర విజేత):** పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : పార్టీలో పట్టణ మండల అధ్యక్షులదే అధికారమని ఎవరైనా సరే వారి ఆధ్వర్యంలో సమన్వయంతో పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి స్పష్టం చేశారు. తాడేపల్లిగూడెం గ్రీన్ ఏషియా కాంప్లెక్స్ స్టాలిన్ ఆదిత్య సముదాయం లో గురువారం నిర్వహించిన బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బిజెపి సమావేశా నికి పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ అధ్యక్ష వహించారు. శ్రీదేవి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాలను శిరిసావహించి కలిసి పని చేయాలన్నారు. గృహ సంపర్క్ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో ప్రతిబూత్ లోనూ నిర్వహించాలన్నారు. శక్తి కేంద్రాల్లో కనీసం 11 మందితో కమిటీ ఏర్పాటు చేయాలని, బూత్ కమిటీలను సమీక్షించి క్రియాశీలకంగా లేనివారి స్థానంలో సమర్థులైన వారికి అవకాశం కల్పించి పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దివంగత మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు మరణానంతరం పార్టీ కోసం ప్రస్తుత నియోజకవర్గ బాధ్యులు ఈతకోట తాతాజీ చేసిన కృషి అభినందనీయమన్నారు. త్వరలో పార్టీ రాష్ట్ర కమిటీ వివిధ పదవులు నియామకాలు చేపట్టనుందని తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ పార్టీ అదృష్టానం ఇచ్చిన కార్యక్రమాలను సమిష్టిగా నిర్వహించాలని పేర్కొన్నారు. గృహ సంపర్క కార్యక్రమం పట్టణ%శీ% లోని అన్ని బూతులు స్థాయిలో నిర్వహించాలన్నారు. శక్తి కేంద్రాలు, బూత్ కమిటీలు పటిష్ఠం చేసి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలని కోరారు. బిజెపి గూడెం పట్టణ ఇన్చార్జ్ జి. పుల్లాజి మాట్లాడుతూ పట్టణంలో క్షేత్రస్థాయిలో శక్తి కేంద్రాలు బూత్ కమిటీలు పటిష్టంగా ఉంటే స్థానిక నాయకులతోపాటు పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఖాళీగా ఉన్న బూతులను వెంటనే కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. వివిధ పదవులు ఆశావాహులు తమ పేర్లను వివరాలను తమకు అందజేయాలని కోరారు. అందరూ కలిసి క్షేత్రస్థాయిలో ఇంటింటా తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రాచుర్యం చేయాలని, స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.ఓబి సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అయిన%శీ% బాలకృష్ణ మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసినప్పుడే నాయకత్వం బలపడుతుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బూత్ స్థాయిలో ప్రజలకు తెలియ చేయాలని కోరారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గట్టి%శీ% మాణిక్యాలరావు మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు కలిసి క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలను తెలియజేయాలన్నారు. అక్కడ సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తే స్థానిక నాయకత్వంతో పాటు పట్టణ నాయకత్వం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. పట్టణంలో ఎనిమిది వార్డులు ఇన్చార్జీలు, బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు వివరాలను పుల్లాజీ నమోదు చేశారు. సమావేశంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సింగం జగపతి రామయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచమర్తి నాగేశ్వరరావు, విశ్వకర్మ యోజన ఇన్చార్జి గురజాడ ఆనంద్ కుమార్,ఆత్మ నిర్భర్ భారత్ ఇన్ చార్జి రామగాని సత్యనారాయణ, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు,కనకదుర్గ ప్రసాద్, ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి సత్యనారాయణ, డి. శ్రీనివాస్, కార్యదర్శులు తుమరాడ చిన్న, కసిరెడ్డి నాగదుర్గ, మాదాసు సత్యవాణి,యర్నాల సూరిబాబు, సామినేని వెంకటరంగారావు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మారిశెట్టి నరసింహమూర్తి, రొక్కల నాగబుజ్జి,గోకా మహాలక్ష్మి,సన్నిధి లక్ష్మి దుర్గ, కళ్యాణి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ లాభాల రహస్యం.. హౌస్ ఫ్లిప్పింగ్ అంటే ఏంటి దీంతో డబ్బులెలా సంపాదించొచ్చు?



రియల్ ఎస్టేట్ ను వ్యాపారంగా మార్చుకుని డబ్బులు సంపాదిస్తున్నవారు ఎంతో మంది ఉన్నారు. ఇందులో కొత్త పోకడలు ఎన్నో వచ్చాయి. బడ్జెట్‌తో కూడిన హౌస్ ఫ్లిప్పింగ్ అనేది ఒక తెలివైన పెట్టుబడి వ్యూహం. ఇది ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా గణనీయమైన లాభాలను సంపాదించడంలో సహాయపడుతుంది. అయితే అసలు బడ్జెట్ ఫ్లిప్పింగ్ అంటే ఏమిటి? ఇది ఎలా పనిచేస్తుంది? దీని ద్వారా డబ్బులు ఎలా సంపాదించుకోవచ్చు అనే విషయాలను పరిశీలిద్దాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సాధారణంగా ఇల్లు కొనడం దాన్ని మంచి ధర పలికినప్పుడు తిరిగి అమ్మేయడం అనే పద్ధతి ఇటీవల మంచి పెట్టుబడి అవకాశంగా పరిగణించబడుతుంది. భారతదేశంలో, హౌస్ ఫ్లిప్పింగ్ అనేది చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అంటే తక్కువ విలువ కలిగిన ఇళ్లను లేదా ఆస్తులను కొనుగోలు చేయడం, వాటిని మరమ్మత్తు చేయడం, ఆపై లాభానికి విక్రయించడం అనే పెట్టుబడి పద్ధతి చాలా దృష్టిని ఆకర్షిస్తోంది. సాంప్రదాయకంగా ధనవంతుల వ్యాపారంగా భావించినప్పటికీ, ఆలోచనాత్మకంగా, వ్యూహాత్మకంగా చేస్తే తక్కువ బడ్జెట్‌లో కూడా ఇళ్లను ఫ్లిప్ చేయడం సాధ్యమే. తక్కువ డిమాండ్ ఉన్న స్థలాలకు, ఇళ్ళకు చిన్నపాటి మరమ్మతులు, ఇంటీరియర్ వంటి సౌకర్యాలు కల్పించి దానికి భారీ డిమాండ్ ను కల్పించవచ్చు. స్వల్ప మరమ్మత్తు పనులు మాత్రమే అవసరమయ్యే, తక్కువ ఖర్చుతో కూడిన గృహ మెరుగుదలలు భారీ లాభాలను తెస్తాయి.

### సరైన ఆస్తిని కనుగొనడం

తక్కువ ఖర్చుతో హౌస్ ఫ్లిప్పింగ్‌లో విజయానికి ముఖ్యమైన నియమం సరైన పెట్టుబడి ఆస్తులను ఎంచుకోవడం. బడ్జెట్-ఫ్రెండ్లీ ఫ్లిప్పింగ్‌లో, తక్కువ ధర ఉన్న ప్రాంతంలో, భవిష్యత్తులో అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉన్న ఇంటిని కొనుగోలు చేయడం ఉత్తమ సందర్భం. ఇండోర్, జైపూర్, కోయంబత్తూర్ వంటి టైర్ 2, టైర్ 3 నగరాలకు డిమాండ్ పెరుగుతోంది. ఇతర ప్రముఖ నగరాలతో పోలిస్తే వాటి ధరలు తక్కువగా ఉండటమే దీనికి కారణం. బ్యాంకులు విక్రయించే ఆస్తులు లేదా ఇంటి యజమానులు స్వయంగా అమ్మకానికి ఉంచే ఆస్తుల ద్వారా వాస్తవిక ఒప్పందాలు బడ్జెట్‌లో కొనుగోలుదారులకు అవకాశాలను సృష్టిస్తాయి. కాంట్రాక్టర్లు లేదా రియల్ ఎస్టేట్ ఏజెంట్లతో జాయింట్ వెంచర్లు చేయడం వల్ల ఆర్థిక భారంపై కొంత రిస్క్‌ను తగ్గించుకోవచ్చు, ఎందుకంటే వారికి అధిక ముందస్తు పెట్టుబడి అవసరం లేదు అని నిపుణులు చెప్తున్నారు.

### తక్కువ ఖర్చుతో కూడిన వ్యూహాలు

సాధారణంగా హౌస్ ఫ్లిప్పర్లు ముఖ్యమైన నిర్మాణ మార్పులు చేయకుండా, కాస్మెటిక్ మార్పులపై దృష్టి పెట్టడం ద్వారా లాభాలను సంపాదిస్తారు. మెరుగైన లైటింగ్, తాజా ఇంటీరియర్ పెయింట్, అప్‌గ్రేడ్ చేసిన ఫ్లోర్‌లు, ప్రాథమిక మరమ్మత్తులు వంటి సాధారణ పునరుద్ధరణలు ఆస్తి రూపాన్ని మెరుగుపరచడంలో చాలా సహాయపడతాయి. ఈ సాధారణ, సరసమైన మార్పులు హౌస్ ఫ్లిప్పర్‌లకు తక్కువ ఆర్థిక పెట్టుబడితో వేగవంతమైన పునఃవిక్రయాన్ని సాధించడానికి వీలు కల్పిస్తాయి. పునరుద్ధరణ ఖర్చులను కనిష్టంగా ఉంచుతూ ఆస్తి రూపాన్ని మెరుగుపరచడం లక్ష్యం.

### భారత మార్కెట్‌లో సవాళ్లు

ఏ ఇతర ప్రయత్నం వలెనే, భారతదేశంలో హౌస్ ఫ్లిప్పింగ్‌కు దాని స్వంత సవాళ్లు ఉన్నాయి. అతిపెద్ద సమస్యలలో ఒకటి నిధులు, ఎందుకంటే బ్యాంకులు ఫ్లిప్పింగ్ ప్రయోజనాల కోసం గృహ రుణాలను ఇవ్వడానికి విముఖత చూపుతాయి. ఇది చాలా మంది పెట్టుబడిదారులను తమ వ్యక్తిగత పొదుపులను ఉపయోగించుకోవడానికి లేదా ప్రైవేట్ ఫైనాన్సింగ్ కోసం వెతకడానికి బలవంతం చేస్తుంది. చట్టపరమైన సమస్యల సంక్లిష్టత యాజమాన్య వివాదాలు, భూమి టైటిల్ సమస్యలను నివారించడానికి తగిన శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని పెంచుతుంది. అంతేకాకుండా, ముఖ్యంగా మెట్రోపాలిటన్ నగరాల్లో మార్పులు చేయడానికి రెగ్యులేటరీ అనుమతి పొందడానికి సమయం పడుతుంది. ఇది మొత్తం వ్యయానికి తోడవుతుంది. అదనంగా, మార్కెట్ యొక్క అనూహ్యత, ఆర్థిక మందగమనాలు పునఃవిక్రయ విలువ, లాభ మార్జిన్‌ల విషయంలో ప్రమాదకరంగా మారవచ్చు.

### లాభదాయకమైన హౌస్ ఫ్లిప్పింగ్ వైపు మార్గం

అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, వ్యూహాత్మకంగా చేస్తే లాభం కోసం ఇళ్లను ఫ్లిప్ చేయడం సాధ్యమే. మంచి మార్కెట్ పరిజ్ఞానం, సమర్థవంతమైన ఆస్తి ఎంపిక, పునరుద్ధరణ అమలు ఉన్న పెట్టుబడిదారులు గొప్ప లాభాలను సాధించగలరు. భారతదేశంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ అభివృద్ధి చెందుతున్నందున, తక్కువ ఖర్చుతో కూడిన హౌస్ ఫ్లిప్పింగ్ రియల్ ఎస్టేట్ పెట్టుబడిలో ప్రారంభకులకు గొప్ప అవకాశం.

# మీరు బంగారం అమ్ముతున్నారా? ఈ ముఖ్యమైన విషయాలు తెలుసుకోండి

వినియోగదారులు ఆభరణాలు లేదా బంగారు కడ్డీలు వంటి భౌతిక బంగారాన్ని విక్రయించడానికి వెళ్ళినప్పుడు, వారికి తరచుగా మార్కెట్ ధర కంటే తక్కువ రేటును అందిస్తారు. బ్రాండెడ్ ఆభరణాల వ్యాపారులు కూడా కొన్నిసార్లు మేకింగ్ ఛార్జీల పేరుతో, కొన్నిసార్లు వెయిటేజీ..భారతదేశంలో బంగారం కేవలం పెట్టుబడి సాధనమే కాదు, ఒక సంప్రదాయం కూడా. ప్రజలు దీనిని సురక్షితమైన ఆస్తిగా భావిస్తారు. అవకాశం వచ్చినప్పుడు మంచి లాభాలు ఆర్జించాలని ఆశిస్తారు. కానీ నేటి కాలంలో బంగారం ధర రికార్డు స్థాయికి చేరుకున్నప్పటికీ దానిని అమ్మడం ఇప్పటికీ సులభం కాదు. అధిక ధరకు బంగారాన్ని కొనుగోలు చేసిన చాలా మందికి, ఇప్పుడు లాభం సంపాదించడానికి సరైన సమయం వచ్చినప్పుడు మార్కెట్లో తదనుగుణంగా ధర లభించడం లేదు.

### బంగారం అమ్మేటప్పుడు సమస్య ఏమిటి?

వినియోగదారులు ఆభరణాలు లేదా బంగారు కడ్డీలు వంటి భౌతిక బంగారాన్ని విక్రయించడానికి వెళ్ళినప్పుడు, వారికి తరచుగా మార్కెట్ ధర కంటే తక్కువ రేటును అందిస్తారు. బ్రాండెడ్ ఆభరణాల వ్యాపారులు కూడా కొన్నిసార్లు మేకింగ్ ఛార్జీల పేరుతో, కొన్నిసార్లు వెయిటేజీ పేరుతో తగ్గిస్తారు. ఇది కాకుండా మీ వద్ద బిల్లు లేదా సర్టిఫికెట్ లేకపోతే మీరు పొందే ధర ఇంకా తక్కువగా ఉండవచ్చు.

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్!

మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం

ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి?

ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం

**ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?**



బంగారం అమ్మే ముందు ఈ విషయాలను గుర్తుంచుకోండి:

మణిపాల్ ఫిన్‌టెక్ పూజా సింగ్ మాట్లాడుతూ.. "బంగారాన్ని విక్రయించే ముందు వినియోగదారులు తమ బంగారం హాల్‌మార్క్ చేయబడిందని, కొనుగోలుకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉన్నాయని నిర్ధారించుకోవాలి.

పాత ఆభరణాలను విక్రయించడానికి వినియోగదారులు పాత బిల్లులు, పత్రాలు, స్వచ్ఛత ధృవీకరణ పత్రం, బంగారం దొంగిలించలేదని ఒక ప్రకటన తీసుకురావాలని ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి సురేంద్ర మెహతా అన్నారు.

### బంగారం అమ్మడం ద్వారా లాభం ఎలా పొందాలి?

హాల్‌మార్క్ తప్పనిసరి: ఇది బంగారం స్వచ్ఛతకు రుజువు.

బిల్లులు, పత్రాలను సిద్ధంగా ఉంచుకోండి: కొనుగోలు రసీదు, పత్రాలు, వీలైతే, వాల్యుయేషన్ రిపోర్ట్ ఉండాలి.

మీరు కొనుగోలు చేసిన అదే ఆభరణాల వ్యాపారి దగ్గరికి వెళ్లండి: ఇది పారదర్శకత, నమ్మకాన్ని నిర్ధారిస్తుంది.

వంటి సర్టిఫైడ్ ప్లాట్‌ఫామ్‌లను లేదా తో అనుబంధించిన ఇతర ప్లాట్‌ఫామ్‌లను ఎంచుకోండి.

మీకు మార్కెట్లో సరైన ధర లభించకపోతే, మీకు డబ్బు అవసరమైతే బంగారాన్ని అమ్మడం ఒక్కటే మార్గం కాదు. మీరు బంగారు రుణం ఎంపికను కూడా చూడవచ్చు. దీనిలో మీరు మీ బంగారాన్ని తాకట్టు పెట్టి వెంటనే నగదు పొందవచ్చు. తరువాత దానిని తిరిగి పొందవచ్చు. ఈ పద్ధతి మరింత సురక్షితమైనదని, అవసరమైనప్పుడు లాభదాయకమైన ఒప్పందంగా నిరూపించబడుతుందని నిపుణులు విశ్వసిస్తున్నారు.

# రైలు ఇంజిన్ అసలు పేరు ఏమిటో తెలుసా? చాలా మందికి తెలియని విషయం!





భారతీయ రైల్వేలు లోకోమోటివ్‌లలో అనేక మార్పులు చేశాయి. నైట్రోజన్‌తో నడిచే లోకోమోటివ్‌ను కూడా సిద్ధం చేశారు. హర్యానాలో దీని కోసం ఒక ప్లాంట్ నిర్మిస్తున్నారు. త్వరలో నైట్రోజన్ రైళ్లు కూడా నడుస్తాయి. సీఎన్‌జీ లోకోమోటివ్ కూడా తయారు చేశారు.. రైలులో ప్రయాణం సరదాగా ఉంటుంది. అందుకే చాలా మంది విమానంలో కాకుండా రైలులో ప్రయాణించడానికి ఇష్టపడతారు. ఇప్పుడు సెమీ హైస్పీడ్ రైలు అంటే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కూడా ప్రారంభమైంది. ఈ రైలు అత్యంత ఆధునిక రైలు. దీనిలో ప్రయాణించడం ఆనందాన్ని కలిగి ఉంది. అన్ని రకాల రైళ్లను వాటి గమ్యస్థానానికి తీసుకెళ్లడానికి ఇంజిన్ ప్రత్యేకమైనది. వేర్వేరు రైళ్లలో వివిధ రకాల ఇంజిన్లు అమర్చబడి ఉంటాయి. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే రైలు ఇంజిన్ అసలు పేరు ఏమిటి? చాలా మంది ఇంజిన్ పేరుతోనే తెలుసు.

### ఈ తప్పులు చేస్తే మీ క్రెడిట్ స్కోరు 100 పాయింట్లు తగ్గవచ్చు.. జాగ్రత్త!

సాధారణ భాషలో దీనిని ఇంజిన్ అని పిలుస్తారు. కానీ రైల్వే మాన్యువల్ ప్రకారం.. దీనిని లోకోమోటివ్ అని పిలుస్తారు. సంక్షిప్తంగా దీనిని లోకో అని కూడా పిలుస్తారు. వ్యావహారిక భాషలో దీనిని ఇంజిన్ అని పిలుస్తారు కాబట్టి, సాధారణ ప్రజలు దీనిని ఇంజిన్ పేరుతో కూడా పిలుస్తారు. చాలా తక్కువ మందికి దాని అసలు పేరు తెలిసి ఉంటుంది. దాని అసలు పేరు తెలుసుకోవాలి. భవిష్యత్తులో ఎవరైనా మిమ్మల్ని అడిగితే, మీరు త్వరగా సమాధానం ఇవ్వవచ్చు. మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం 13 వేలకు పైగా లోకోమోటివ్‌లు: ప్రస్తుతం దాదాపు 13 వేల ప్యాసింజర్ రైళ్లు నడుస్తున్నాయి. గూడ్స్ రైళ్లను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య 23 వేలకు చేరుకుంటుంది. ప్యాసింజర్ రైళ్లలో లోకల్ రైళ్లు, లు ఉన్నాయి. వీటికి ప్రత్యేక ఇంజిన్ లేదు. ఇంజిన్ కోచ్‌కు అనుసంధానించబడి ఉంటుంది. ఆధునిక రైలు వందే భారత్ ఈ కోవకు చెందినది. దేశంలో మొత్తం ఇంజిన్ల సంఖ్య 13 వేలకు పైగా ఉంది. ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌గా.. భారతీయ రైల్వేలు నెమ్మదిగా జీరో కార్బన్ వైపు పయనిస్తున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని డీజిల్ ఇంజన్లు నెమ్మదిగా విద్యుత్ ఇంజిన్లుగా మారుతున్నాయి. ప్రస్తుతం 10 వేలకు పైగా విద్యుత్, దాదాపు నాలుగు వేల డీజిల్ ఇంజన్లు ఉన్నాయి. ఈ విధంగా 63 శాతం ఇంజన్లు విద్యుత్. అలాగే 37 శాతం డీజిల్ ఇంజిన్లు ఉన్నాయి. లోకోమోటివ్‌లు కూడా.. భారతీయ రైల్వేలు లోకోమోటివ్‌లలో అనేక మార్పులు చేశాయి. నైట్రోజన్‌తో నడిచే లోకోమోటివ్‌ను కూడా సిద్ధం చేశారు. హర్యానాలో దీని కోసం ఒక ప్లాంట్ నిర్మిస్తున్నారు. త్వరలో నైట్రోజన్ రైళ్లు కూడా నడుస్తాయి. సీఎన్‌జీ లోకోమోటివ్ కూడా తయారు చేశారు. (ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ మొదటిసారిగా కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ తో నడుస్తున్న బహుళ యూనిట్లను ప్రవేశపెట్టింది. అత్యంత శక్తివంతమైన లోకోమోటివ్, దాని లక్షణాలు: భారతదేశంలో అత్యంత శక్తివంతమైన ఎలక్ట్రిక్ లోకోమోటివ్, 12,000 హార్స్‌పవర్. ఇది 6,000 టన్నులకు పైగా లాగగలదు. గరిష్టంగా గంటకు 120 కి.మీ వేగాన్ని అందుకుంటుంది. దీనిని బీహార్‌లోని మాధేపురాలో ఫ్రెంచ్ కంపెనీ ఆల్‌స్టోమ్‌తో నిర్మించారు. ఇది డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ కోసం రూపొందించబడింది. అలాగే హెల్త్‌హబ్ టెక్నాలజీని కలిగి ఉంది. ఇది కండిషన్-బేస్డ్ మెయింటెనెన్స్‌ను అనుమతిస్తుంది.

# అదృష్టం అంటే ఇదే.. 30 ఏళ్ల క్రితం రూ.1లక్ష పెట్టుబడి పెడితే.. రూ.80 కోట్లు లాభం!




ఓ వ్యక్తికి ఇంట్లో బీరువాలో దాచిన పాత పేపర్ల రూపంలో ధనలక్ష్మి వరించింది. ఎప్పుడో 90%లో అతని తండ్రి కొన్న స్టాక్ మార్కెట్ షేర్ తాలూకు పేపర్లు ఇప్పుడు ఏకంగా కోట్ల ధర పలికాయి. అంతే ఒక్కసారిగా ఎగిరిగంతేశాడు. 30 ఏళ్ల తర్వాత సదరు షేర్ పేపర్ల మార్కెట్ విలువ ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. సౌరవ్ దత్తా అనే వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పెట్టిన పోస్టు ఒకటి ప్రస్తుతం వైరల్‌గా మారింది. అతని వివరాలు పూర్తిగా తెలియనప్పటికీ సౌరవ్ పోస్టు సర్వత్రా చర్చణీయాంశంగా మారింది. దీంతో ఈ పోస్టు ఏ మాత్రం అనుభవంలేని పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. సౌరవ్ తన దివంగత తండ్రి నుంచి స్టీల్ షేర్లను వారసత్వంగా పొందానని, ఇది ఊహించని విధంగా కోట్ల లాభం తెచ్చిపెట్టిందని పేర్కొంటూ ఎక్స్ ఖాతాలో శనివారం (జూన్ 7, 2025) పోస్ట్ చేశారు. 1990లలో కేవలం రూ.1 లక్షకు కొనుగోలు చేసిన ఈ షేర్లు 30 యేళ్ల తర్వాత ప్రస్తుతం దాదాపు రూ. 80 కోట్ల మార్కెట్ విలువకు పెరిగాయని తెలిపాడు. ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈక్విటీ మార్కెట్లలో దీర్ఘకాలిక పెట్టుబడుల ప్రయోజనాలకు ఈ సంఘటన ఓ నిదర్శనం. సరైన సమయంలో నాణ్యమైన కంపెనీలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలంలో ప్రయోజనాలను అందిస్తుంది. నెటిజన్లు ఈ పోస్టుపై భిన్నంగా స్పందిస్తున్నారు. అధిక మంది దీర్ఘకాలిక పెట్టుబడులకు మద్దతు ఇస్తున్నారు. బలమైన వ్యాపారాలలో వాటాలను విక్రయించడానికి తొందరపడటం కంటే, పెట్టుబడిదారులు సమయానికి రాబడిని ఉత్పత్తి చేయడానికి అవకాశం ఇవ్వాలని ఓ నెటిజన్ అభిప్రాయపడ్డాడు. అయితే ప్రస్తుత టాపిక్ పెట్టుబడి గురించి మాత్రమే కాదు.. ఇది ఆర్థిక వారసత్వాలను నిర్మించడం గురించి కూడా అని ఒక నెటిజన్ పేర్కొన్నారు. కొనండి.. మర్చిపోండి.. అంటూ ఇంకో నెటిజన్, నాణ్యమైన స్టాక్‌లను కొనుగోలు చేయడం, రోజువారీ లావాదేవీలు విస్మరించడం అద్భుతాలు చేస్తుందని మరో నెటిజన్ కామెంట్ సెక్షన్‌లో పేర్కొన్నారు. స్టాక్ స్ప్లిట్‌లు, బోనస్ ఇష్యూలు, డివిడెండ్ చెల్లింపులు వంటి కార్పొరేట్ చర్యలు సంచిత ప్రభావం సంపద సృష్టికి గణనీయంగా దోహదం చేస్తాయని ఇంకొకరు రాసుకొచ్చారు. ఆమెకు 90.. అతడికి 95ఏళ్లు.. 70ఏళ్లుగా సహజీవనం!.. విచిత్ర ప్రేమ కథ అడవిలో 3 రోజులుగా ఆగి ఉన్నకారు.. దగ్గరికెళ్లి చూడగా షాకింగ్ సీన్! మేడిగడ్డ బ్యారేజీలో ఆరుగురు యువకుల గల్లంతు! అంతా 20 ఏళ్లలోపు వారే జూబ్లీహిల్స్ మాగంటి గోపీనాథ్ కన్నుమూత.. ఇక ప్రస్తుత స్టాక్ మార్కెట్‌లో స్టీల్ బలమైన ట్రాక్ రికార్డ్‌ను ప్రతిబింబిస్తుంది. గత షేర్ ధర రూ.1,004.50 వద్ద ముగిసింది. ఇది మునుపటి సెషన్ ముగింపు రేటు రూ.968.65కు 3.70% పెరుగుదలను సూచిస్తుంది. 1996లో కంపెనీ పబ్లిక్ లిస్టింగ్ అయినప్పటి నుండి %జీూ౫% స్టీల్ షేర్ విలువ ఏకంగా 4,865 శాతానికిపైగా పెరిగింది. అప్పట్లో షేర్లు ఒక్కొక్కటి కేవలం రూ.20 కంటే తక్కువ ధరకు ట్రేడ్ అయ్యేవి.

# ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?




నేటి కాలంలో ఆధార్ కార్డు చాలా ముఖ్యమైన పత్రం. దేశంలోని దాదాపు ప్రతి పౌరుడి వద్ద ఆధార్ కార్డు ఉంటుంది. ఆధార్ కార్డు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. దీనితో పాటు, భారతదేశంలో అనేక ప్రభుత్వ సౌకర్యాలు, పథకాలకు ఇది.. నవజాత శిశువుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు పొందడం చాలా ముఖ్యం.చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది భారతీయ పౌరులకు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. ఏది ఏమైనప్పటికీ, నేటి కాలంలో ఆధార్ కార్డు చాలా ముఖ్యమైన పత్రం. దేశంలోని దాదాపు ప్రతి పౌరుడి వద్ద ఆధార్ కార్డు ఉంటుంది. ఆధార్ కార్డు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. దీనితో పాటు, భారతదేశంలో అనేక ప్రభుత్వ సౌకర్యాలు, పథకాలకు ఇది అవసరం. అటువంటి పరిస్థితిలో ఇంకా ఆధార్ కార్డు తీసుకోని వ్యక్తి చాలా అరుదు. కానీ సాధారణ ఆధార్ కార్డు కాకుండా, నీలి ఆధార్ కార్డు కూడా ఉందని మీకు తెలుసా..? దీనితో పాటు సాధారణ ఆధార్ కార్డుతో పాటు నీలి ఆధార్ కార్డును పొందడం కూడా అవసరం. దేశంలో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు నీలి ఆధార్ కార్డులు జారీ చేస్తారు. కార్డును బాల్ ఆధార్ అని కూడా పిలుస్తారు. నీలి ఆధార్ కార్డును తయారు చేయడానికి బయోమెట్రిక్స్ అవసరం లేదు. ఈ బాల్ ఆధార్ కార్డులను బిడ్డ పుట్టిన సమయంలో జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల ఆధార్ కార్డు ద్వారా తయారు చేస్తారు.

### రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం బ్లూ ఆధార్ కార్డ్ చెల్లుబాటు: ఈ బ్లూ ఆధార్ కార్డును భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కూడా జారీ చేస్తుంది. ఇది 12 అంకెల ప్రత్యేక సంఖ్య. ఈ నీలి రంగు ఆధార్ కార్డు 5 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల కోసం జారీ చేస్తారు. ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు చెల్లుతుంది. దీని తరువాత ఈ ఆధార్ కార్డును అప్‌డేట్ చేయాలి. ఈ నీలి రంగు ఆధార్ కార్డును 5 సంవత్సరాల వయస్సు తర్వాత ఉపయోగించలేరు. ఈ ఆధార్ కార్డులో పిల్లల ఫోటో మాత్రమే ఉంటుంది.

**రైలు ఇంజిన్ అసలు పేరు ఏమిటో తెలుసా? చాలా మందికి తెలియని విషయం!**

**బ్లూ ఆధార్ కార్డు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి:**

ఆన్‌లైన్‌లో నీలిరంగు ఆధార్ కార్డు పొందడానికి మీరు ముందుగా వెబ్‌సైట్‌ను సందర్శించాలి. దీనిలో తల్లిదండ్రులు ఆధార్ రిజిస్ట్రేషన్‌లో పిల్లల అవసరమైన సమాచారాన్ని ఇవ్వడంతో పాటు వారి నంబర్‌ను నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం నమోదు కేంద్రాన్ని బుక్ చేసుకోవాలి. ఇక్కడ తల్లిదండ్రుల ఆధార్ కార్డు, చిరునామా రుజువు, పిల్లల జనన ధృవీకరణ పత్రం వంటి అవసరమైన పత్రాలను తనిఖీ చేస్తారు. దీని తర్వాత ఆధార్ కార్డు 60 రోజుల్లోపు జారీ చేస్తారు అధికారులు. ఇది పోస్ట్ ద్వారా ఇచ్చిన చిరునామాకు అందుతుంది. 5 సంవత్సరాల తర్వాత దీనిని అప్‌డేట్ చేసుకోవాలి.

# భారతదేశంలో త్వరలో స్టార్ లింక్ సేవలు కిట్ ధర తెలిస్తే షాక్




భారతదేశంలో డేటా వినియోగం భారీగా ఉంటుంది. ముఖ్యంగా దేశంలో జియో రాకతో ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ అనేది తప్పనిసరి అవసరంగా మారింది. అయితే ఏళ్లుగా భారతీయులు ఎలోన్ మస్క్ తీసుకొచ్చిన స్టార్ లింక్ సేవలపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే స్టార్ లింక్ సేవలు దేశంలో అందుబాటులోకి రానున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఎలోన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్ భారతదేశంలో ఉపగ్రహ కమ్యూనికేషన్ (సాట్కామ్) సేవలకు లైసెన్స్ పొందింది. స్టార్ లింక్‌కు 15 నుంచి 20 రోజుల్లో ట్రయల్ స్పెక్ట్రం మంజూరు చేసే అవకాశం ఉంది. అయితే భారతీయ వినియోగదారులు స్టార్‌లింక్ సేవలను పొందేందుకు ఎంత ఖర్చు చేయాలి? అని ఆలోచిస్తున్నారు. గతంలో నెలకు రూ.3,000-రూ.7,000 వరకు ఉంటుందని నిపుణులు అంచనా వేయగా ప్రమోషనల్ అన్‌లిమిటెడ్ డేటా ప్లాన్‌లతో ప్రారంభమవుతుందని 10 డాలర్ల కంటే తక్కువగా స్టార్ లింక్ సేవలను పొందవచ్చని తెలుస్తుంది. అంటే భారతీయ కరెన్సీలో దాదాపు రూ.850 మాత్రమే. అయితే స్టార్‌లింక్ సేవలను భారతదేశంలో నిర్ణీత మొత్తంలో అందుబాటులోకి తీసుకొస్తారని గతంలో అంచనా వేయగా, ఇప్పుడు సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ సేవలతో పోటీ పడేలా అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. వినియోగదారులు ప్లాన్ ధరతో సంబంధం లేకుండా స్టార్‌లింక్ హార్డ్‌వేర్ కిట్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇందులో శాటిలైట్ డిష్, వైఫై రూటర్ ఉంటాయి. ఈ కిట్ ధర రూ.20,000 నుంచి రూ.35,000 వరకు ఉంటుందని అంచనా. స్టార్ లింక్ సేవలను యాక్సెస్ చేయడానికి ఒకేసారి పెట్టుబడి అవసరం అవుతుంది. అయితే ఈ గణాంకాలు ఊహాజనితమైనవి ఎందుకంటే కంపెనీ ఇంకా అధికారికంగా భారతదేశం కోసం దాని తుది ధరల నిర్మాణాన్ని ప్రకటించలేదు. స్టార్‌లింక్ భూమికి కేవలం 550 కి.మీ ఎత్తులో ఉన్న తక్కువ భూమి కక్ష్యలో ఉపగ్రహాల సమూహాన్ని నిర్వహిస్తుంది. సాంప్రదాయ జియోస్టేషనరీ ఉపగ్రహాల కంటే చాలా దగ్గరగా వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయాన్ని అందిస్తుంది. స్టార్ లింక్ సేవలు ఇప్పటికే 70 కి పైగా దేశాల్లో అందుబాటులో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత మారుమూల, విపత్తు-ప్రభావిత ప్రాంతాలకు విస్తరించాలని లక్ష్యంగా భారత్‌లో స్టార్ లింక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. స్పేస్‌ఎక్స్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7,000 ఎల్‌ఈఓ ఉపగ్రహాలను మోహరించింది. వీటి సంఖ్యను 40,000 కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. సంఘర్షణ ప్రాంతాల నుంచి విపత్తు ప్రభావిత ప్రాంతాల వరకు అత్యంత మారుమూల, సవాలుతో కూడిన భూభాగాలలో కూడా ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పిస్తుంది. అయితే స్టార్ లింక్‌కు దేశంలో ముందస్తు స్పెక్ట్రమ్ ఛార్జీలు ఉండకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. స్టార్‌లింక్ వంటి సేవలకు ఆర్థిక ప్రవేశ అడ్డంకిని సులభతరం చేసేలా ట్రాయ్ ఈ తరహా చర్యలు తీసుకుంది.

# ఎల్లిస్, జంపా ధాటికి భారత్ విలవిల.. ఆసీస్‌కు 168 పరుగుల లక్ష్యం

ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా నాల్గవ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ నిర్ణయం సరైనదని ఆస్ట్రేలియా బౌలర్లు తమ ప్రదర్శన ద్వారా నిరూపించారు. టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 167 పరుగులకే పరిమితమై ఆస్ట్రేలియా ముందు 168 పరుగుల లక్ష్యం ఉంచింది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా నాల్గవ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ నిర్ణయం సరైనదని ఆస్ట్రేలియా బౌలర్లు తమ ప్రదర్శన ద్వారా నిరూపించారు. టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 167 పరుగులకే పరిమితమై ఆస్ట్రేలియా ముందు 168 పరుగుల లక్ష్యం ఉంచింది. భారత ఇన్నింగ్స్‌ను ఆరంభించిన శుభ్‌మన్ గిల్ (46), అభిషేక్ శర్మ (28) జోడీ జట్టుకు మంచి పునాది వేసింది. ఈ జోడి పవర్ ప్లే (6 ఓవర్లు) ముగిసే సమయానికి వికెట్ కోల్పోకుండా 49 పరుగులు చేసింది. 10 ఓవర్లు ముగిసేసరికి భారత్ కేవలం ఒకే వికెట్ కోల్పోయి 75 పరుగుల పటిష్ట స్థితిలో నిలిచింది. ఓపెనర్లు మంచి ఆరంభాన్ని అందించినా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు దీనిని పెద్ద స్కోరుగా మార్చలేకపోయారు. ఓపెనింగ్ జోడీ విడిపోయిన తర్వాత, భారత మిడిల్ ఆర్డర్ వెంట వెంటనే వికెట్లను కోల్పోతూ వచ్చింది. దీనివల్ల స్కోరు వేగం తగ్గిపోయింది. జట్టు తరఫున శుభ్‌మన్ గిల్ 46 పరుగులతో (38 బంతుల్లో) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. శివమ్ దుబే (22), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (20) వంటి హిట్టర్లు వేగంగా పరుగులు (సూర్యకుమార్ యాదవ్ 9 బంతుల్లో 20) చేసినప్పటికీ, ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. ముఖ్యంగా, తిలక్ వర్మ (5), ఫినిషర్‌గా భావించిన జితేష్ శర్మ (3) విఫలమవడం వల్ల భారత్ భారీ స్కోరు సాధించలేకపోయింది. ఆస్ట్రేలియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి, భారత బ్యాటర్లపై ఒత్తిడి పెంచారు. ఆసీస్ పేసర్ నాథన్ ఎల్లిస్ అద్భుతంగా బౌలింగ్ చేసి 3 ముఖ్యమైన వికెట్లు పడగొట్టాడు. స్పిన్నర్ ఆడమ్ జంపా కూడా 3 వికెట్లు పడగొట్టి భారత మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. వీరిద్దరూ కలిసి 6 వికెట్లు తీయడం భారత స్కోరును కట్టడి చేసింది. జైవియర్ బార్ట్‌లెట్ ఒక వికెట్ తీశాడు. ఈ మ్యాచ్‌కు ఇరు జట్లు ఎలాంటి మార్పులు లేకుండానే బరిలోకి దిగాయి. ప్రస్తుతం ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్ 1-1తో సమంగా ఉంది. ఈ నాల్గవ మ్యాచ్ గెలిచిన జట్టు సిరీస్‌ను కైవసం చేసుకునే అవకాశం ఉంది. ఎల్లిస్, జంపా ధాటికి భారత్ విలవిల.. ఆసీస్‌కు 168 పరుగుల లక్ష్యం! ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా నాల్గవ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ నిర్ణయం సరైనదని ఆస్ట్రేలియా బౌలర్లు తమ ప్రదర్శన ద్వారా నిరూపించారు. టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 167 పరుగులకే పరిమితమై ఆస్ట్రేలియా ముందు 168 పరుగుల లక్ష్యం ఉంచింది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా నాల్గవ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ నిర్ణయం సరైనదని ఆస్ట్రేలియా బౌలర్లు తమ ప్రదర్శన ద్వారా నిరూపించారు. టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 167 పరుగులకే పరిమితమై ఆస్ట్రేలియా ముందు 168 పరుగుల లక్ష్యం ఉంచింది. భారత ఇన్నింగ్స్‌ను ఆరంభించిన శుభ్‌మన్ గిల్ (46), అభిషేక్ శర్మ (28) జోడీ జట్టుకు మంచి పునాది వేసింది. ఈ జోడి పవర్ ప్లే (6 ఓవర్లు) ముగిసే సమయానికి వికెట్ కోల్పోకుండా 49 పరుగులు చేసింది. 10 ఓవర్లు ముగిసేసరికి భారత్ కేవలం ఒకే వికెట్ కోల్పోయి 75 పరుగుల పటిష్ట స్థితిలో నిలిచింది. ఓపెనర్లు మంచి ఆరంభాన్ని అందించినా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు దీనిని పెద్ద స్కోరుగా మార్చలేకపోయారు. ఓపెనింగ్ జోడీ విడిపోయిన తర్వాత, భారత మిడిల్ ఆర్డర్ వెంట వెంటనే



వికెట్లను కోల్పోతూ వచ్చింది. దీనివల్ల స్కోరు వేగం తగ్గిపోయింది. జట్టు తరఫున శుభ్‌మన్ గిల్ 46 పరుగులతో (38 బంతుల్లో) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. శివమ్ దుబే (22), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (20) వంటి హిట్టర్లు వేగంగా పరుగులు (సూర్యకుమార్ యాదవ్ 9 బంతుల్లో 20) చేసినప్పటికీ, ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. ముఖ్యంగా, తిలక్ వర్మ (5), ఫినిషర్‌గా భావించిన జితేష్ శర్మ (3) విఫలమవడం వల్ల భారత్ భారీ స్కోరు సాధించలేకపోయింది. ఆస్ట్రేలియా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి, భారత బ్యాటర్లపై ఒత్తిడి పెంచారు. ఆసీస్ పేసర్ నాథన్ ఎల్లిస్ అద్భుతంగా బౌలింగ్ చేసి 3 ముఖ్యమైన వికెట్లు పడగొట్టాడు. స్పిన్నర్ ఆడమ్ జంపా కూడా 3 వికెట్లు పడగొట్టి భారత మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. వీరిద్దరూ కలిసి 6 వికెట్లు తీయడం భారత స్కోరును కట్టడి చేసింది. జైవియర్ బార్ట్‌లెట్ ఒక వికెట్ తీశాడు. ఈ మ్యాచ్‌కు ఇరు జట్లు ఎలాంటి మార్పులు లేకుండానే బరిలోకి దిగాయి. ప్రస్తుతం ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్ 1-1తో సమంగా ఉంది. ఈ నాల్గవ మ్యాచ్ గెలిచిన జట్టు సిరీస్‌ను కైవసం చేసుకునే అవకాశం ఉంది.

# వరల్డ్ కప్ విజేతకు అరుదైన గౌరవం.. గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్‌తో సన్మానం

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలిచి చరిత్ర సృష్టించిన భారత జట్టుపై ప్రస్తుతం ప్రశంసల వర్షం కురుస్తోంది. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారిగా ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకున్న టీమ్ ఇండియాలోని క్రీడాకారులకు పలువురు ప్రముఖులు, క్రీడా సంస్థలు బహుమతులను ప్రకటిస్తున్నాయి. మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలిచి చరిత్ర సృష్టించిన భారత జట్టుపై ప్రస్తుతం ప్రశంసల వర్షం కురుస్తోంది. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారిగా ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకున్న టీమ్ ఇండియాలోని క్రీడాకారులకు పలువురు ప్రముఖులు, క్రీడా సంస్థలు బహుమతులను ప్రకటిస్తున్నాయి. ఈ సందర్భంగా బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ భారత జట్టుకు చెందిన స్టార్ వికెట్‌కీపర్-బ్యాటర్ రిచా ఘోష్?కు అరుదైన బహుమతిని ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఆమె అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్‌ను బహూకరించనున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వికెట్‌కీపర్-బ్యాటర్ రిచా ఘోష్, ప్రపంచకప్ విజయంలో తన మెరుపు బ్యాటింగ్‌తో కీలక పాత్ర పోషించారు. ఈ గొప్ప ప్రదర్శనకు గుర్తింపుగా బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ ఆమెను ఘనంగా సన్మానించాలని నిర్ణయించింది. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్, రిచా ఘోష్‌కు గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్‌ను బహుమతిగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ బంతి, బ్యాట్‌పై భారత పురుషుల జట్టు మాజీ కెప్టెన్, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, అలాగే మహిళల క్రికెట్ దిగ్గజ క్రీడాకారిణి ఝులన్ గోస్వామి సంతకాలు చేసి అందించనున్నారు. రిచా ఘోష్‌ను సన్మానించే ఈ నిర్ణయంపై బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ హర్షం వ్యక్తం చేశారు. "రిచా ఘోష్‌ను గౌరవించడం అసోసియేషన్‌కు చాలా గర్వకారణం. ఆమె తన అద్భుత ప్రదర్శనతో బెంగాల్‌కే కాకుండా యావత్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది," అని గంగూలీ అన్నారు. "రిచా ప్రపంచ వేదికపై అద్భుతమైన ప్రతిభ, సంయమనం, పోరాట స్ఫూర్తిని చూపింది. భారత క్రికెట్‌కు ఆమె చేసిన ఈ గొప్ప సహకారానికి గుర్తుగా, గోల్డ్ ప్లేటెడ్ బ్యాట్, బాల్ అందించడం మా తరఫున ఒక చిన్న గౌరవం మాత్రమే" అని గంగూలీ అన్నారు. మహిళల ప్రపంచకప్‌లో రిచా ఘోష్ బ్యాటింగ్ ప్రదర్శన టీమిండియా విజయంలో ముఖ్యమైంది. ఈ టోర్నమెంట్‌లో రిచా 8 ఇన్నింగ్స్‌లలో మొత్తం 235 పరుగులు చేసింది. ఆమె పరుగులు చేసిన విధానం మరింత ముఖ్యం. ఆమె 133.52 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసింది, ఇది ఆ



టోర్నమెంట్‌లో ఉత్తమ స్ట్రైక్ రేట్గా నమోదైంది. కీలకమైన మ్యాచ్‌లలో చివర్లో వచ్చి ఆమె బాదిన బౌండరీలు, సిక్సర్లు భారత జట్టుకు ఎన్నో విజయాలను అందించాయి. టోర్నమెంట్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన టాప్-5 క్రీడాకారులలో రిచా కూడా ఉంది.

# ఐపీఎల్ 2026 వేలంలో అత్యంత కాస్ట్లీ ప్లేయర్స్

# ఈ ఇద్దరే.. హిస్టరీ బ్రేక్ చేసే లిస్ట్‌లో టీమిండియా బ్యాడ్‌లక్ ప్లేయర్

ఐపీఎల్ 2026 మినీ వేలానికి రంగం సిద్ధమవుతోంది. అయితే, ఈసారి ఎవరిపై కోట్ల వర్షం కురవనుంది, ఐపీఎల్ హిస్టరీ మార్చే జాక్ పాక్ కొట్టేది ఎవరో తెలుసుకోవాలని అంతా కోరుకుంటున్నారు. ఈ క్రమంలో ఇద్దరి పేర్లు ప్రముకంగా వినిపిస్తున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఘనంగా ముగిసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉత్కంఠభరితమైన ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. కానీ, అనేక జట్లు ప్లేఆఫ్‌లకు కూడా చేరుకోలేకపోయాయి. అయితే, ఐపీఎల్ 2026 వేలం డబ్బుల వర్షం కురిపిస్తోంది. ఈ లిస్ట్‌లో ఇద్దరు ఆటగాళ్ల జాతకం మారనున్నట్లు తెలుస్తోంది. ఈ జాబితాలో మొదటి పేరు ఆస్ట్రేలియాకు చెందిన కామెరాన్ గ్రీన్ కావడం విశేషం. ఫ్రాంచైజీలు ఈ ఆస్ట్రేలియా ఆటగాడి కోసం కోట్లు ఖర్చు చేయడానికి వెనుకాడడం లేదు. ఏ జట్లు అతన్ని సొంతం చేసుకోవడానికి ఆసక్తి చూపుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. .కామెరాన్ గ్రీన్ భారీ ధర పలకొచ్చు..ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా %ఖూా% 2025 మెగా వేలం నుంచి వైదొలిగాడు. ఆ సమయంలో గ్రీన్ వెన్ను గాయంతో బాధపడుతున్నాడు. కానీ, ఇప్పుడు అతను ఫిట్‌గా ఉన్నాడు. %ఖూా% 2026 వేలంలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా అవతరించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. నిజానికి, గ్రీన్ టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయడమే కాకుండా, మీడియం పేస్ బౌలింగ్ కూడా చేస్తాడు. గంటకు 135-140 కిలోమీటర్ల వేగంతో సులభంగా బౌలింగ్ చేస్తాడు. ఇది అతన్ని ఇతర ఆటగాళ్ల నుంచి భిన్నంగా చేస్తుంది. 26 ఏళ్ల గ్రీన్ మొత్తం 63 టీ20 మ్యాచ్‌లు ఆడి, ఒక సెంచరీ, ఎనిమిది అర్ధ సెంచరీలతో 1,334 పరుగులు చేశాడు. బంతితో 28 వికెట్లు తీసుకున్నాడు. గ్రీన్ %ఖూా (ఖూా% 2026)లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్‌కు కూడా ప్రాతినిధ్యం వహించాడు. 29 మ్యాచ్‌ల్లో 707 పరుగులు, 16 వికెట్లు తీసుకున్నాడు. గ్రీన్ ఎన్ని కోట్లు దక్కించుకోవచ్చు? ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు ఆల్ రౌండ్ లైనప్‌లో బలహీనంగా ఉంది. ఢిల్లీ జట్టులో ఒక్క ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ కూడా లేకపోయినా, లక్నోకు చెందిన శార్దూల్ ఠాకూర్ కూడా తన ప్రతిభకు న్యాయం చేయడంలో విఫలమయ్యాడు. అందుకే లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మినీ వేలంలో కామెరాన్ గ్రీన్ కోసం పోటీపడొచ్చు. గ్రీన్‌ను పొందేందుకు రూ. 14 నుంచి16 కోట్లు ఖర్చు చేసేందుకు రెడీ ఉన్నట్లు తెలుస్తోంది. బెంగళూరు, ముంబై, చెన్నై జట్లు కూడా ఢిల్లీ, లక్నో అవకాశాలను దెబ్బతీసేందుకు రెడీగా ఉన్నారు. కానీ, గ్రీన్ కోసం 5-7 కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి వారు ఇష్టపడరు. అయితే, ఢిల్లీ, లక్నో జట్లకు తమ జట్లను బలోపేతం చేయడానికి కామెరాన్ గ్రీన్ చాలా అవసరం. ఈ భారత ఆటగాడిపైనా కోట్ల వర్షం.. వేలానికి ముందు రాజస్థాన్ రాయల్స్ వికెట్ కీపర్ కం బ్యాటర్, కెప్టెన్ సంజు శాంసన్ పేరు వార్తల్లో నిలిచింది. నిజానికి, సంజు శాంసన్ %ఖూా% 2026లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించాలని కోరుకోవడం లేదు.



ఫ్రాంచైజీని విడిచిపెట్టడానికి తన సంసిద్ధతను ఎక్కువగా వ్యక్తం చేస్తున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ సంజును సొంతం చేసుకోవడానికి ఆసక్తి చూపాయని అనేక మీడియా నివేదికలు పేర్కొన్నప్పటికీ, సంజు ఏ జట్టులో చేరడానికి ఆసక్తి చూపుతున్నాడనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. పింక్ ఆర్మీ 2026 మినీ వేలం (%ఖూా% 2026)కి ముందు సంజును విడుదల చేయవచ్చు, తద్వారా అతను వేలంలో చేరనున్నట్లు నివేదికలు వస్తున్నాయి. ఏ జట్లు ఆసక్తి చూపవచ్చు? సంజు శాంసన్ వయసు ప్రస్తుతం 30 సంవత్సరాలు. అతనిపై ఇప్పటికే చాలా జట్లు పోటీ పడుతున్నాయి. సంజు శాంసన్ మినీ-వేలంలోకి ప్రవేశిస్తే, ఢిల్లీ క్యాపిటల్స్ అతన్ని ఏ ధరకైనా కొనడానికి సిద్ధంగా ఉంది. ఎందుకంటే, గత సీజన్‌లో డీసీకి అక్షర్ పటేల్ నాయకత్వం వహించాడు. కానీ, ఢిల్లీ జట్టు ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించింది. ఇంతలో, ఢిల్లీ వికెట్ కీపింగ్ జట్టు (%ఖూా% 2026) కూడా బలహీనంగా ఉంది. అక్షర్ కెప్టెన్సీ కూడా సాధారణంగా నిలిచింది. సంజు రాక జట్టుకు భవిష్యత్ కెప్టెన్, బలమైన వికెట్ కీపర్, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌ను అందిస్తుంది. ఢిల్లీతో పాటు, సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ కూడా సంజుపై ఆసక్తి చూపవచ్చు. కోల్‌కతా నైట్ రైడర్స్ కూడా శాశ్వత కెప్టెన్, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ కోసం వెతుకుతోంది. సంజును ఎన్ని కోట్లు దక్కించు కోవచ్చు? చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు మహేంద్ర సింగ్ ధోని వికెట్ కీపర్. కానీ, అతను %ఖూా% 2026 లో పాల్గొంటాడో లేదో ఇంకా నిర్ధారించలేదు. అందువల్ల, ఎల్లో ఆర్మీ బ్యాకప్ ఆటగాడిని కలిగి ఉండాలని కోరుకుంటుంది. ఇది సంజుపై ఆసక్తికి దారితీయవచ్చు. చెన్నై జట్టు సంజును 15 నుంచి 17 కోట్ల రూపాయలకు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతుంది. కోల్‌కతా కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంటోంది. గత సీజన్‌లో రహానే కెప్టెన్‌గా ఉన్నాడు. కానీ, చెన్నై జట్టు ప్లేఆఫ్‌ల నుంచి నిష్క్రమించింది. వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ లేని లోటును కూడా డి కాక్ పూడ్చలేకపోయాడు. ఇటువంటి పరిస్థితిలో, నైట్ రైడర్స్ కూడా సంజుపై ఆసక్తి చూపవచ్చు. ఇందుకోసం బడ్జెట్ 17 నుంచి 20 కోట్ల రూపాయలు చెల్లించవచ్చని నివేదికలు వస్తున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ సంజును కెప్టెన్‌గా మాత్రమే తీసుకోవాలనుకుంటోంది. అందుకే రూ. 17 నుంచి 22 కోట్ల వరకు వేలం వేయవచ్చు. సన్‌రైజర్స్ హెన్రిచ్ క్లాసెన్‌ను విడుదల చేస్తే, ఈ పరిస్థితిలో హైదరాబాద్ సంజును రూ. 23 నుంచి 25 కోట్లకు కొనుగోలు చేయవచ్చు అని తెలుస్తోంది. ఐపీఎల్ 2026 వేలంలో అత్యంత కాస్ట్లీ ప్లేయర్స్ ఈ ఇద్దరే.. హిస్టరీ బ్రేక్ చేసే లిస్ట్‌లో టీమిండియా బ్యాడ్‌లక్ ప్లేయర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఘనంగా ముగిసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉత్కంఠభరి తమైన ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. కానీ, అనేక జట్లు ప్లేఆఫ్‌లకు కూడా చేరుకోలేకపోయాయి. అయితే, ఐపీఎల్ 2026 వేలం డబ్బుల వర్షం కురిపిస్తోంది. ఈ లిస్ట్‌లో ఇద్దరు ఆటగాళ్ల జాతకం మారనున్నట్లు తెలుస్తోంది. ఈ జాబితాలో మొదటి పేరు ఆస్ట్రేలియాకు చెందిన కామెరాన్ గ్రీన్ కావడం విశేషం. ఫ్రాంచైజీలు ఈ ఆస్ట్రేలియా ఆటగాడి కోసం కోట్లు ఖర్చు చేయడానికి వెనుకాడడం లేదు. ఏ జట్లు అతన్ని సొంతం చేసుకోవడానికి ఆసక్తి చూపుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. .26 ఏళ్ల గ్రీన్ మొత్తం 63 టీ20 మ్యాచ్‌లు ఆడి, ఒక సెంచరీ, ఎనిమిది అర్ధ సెంచరీలతో 1,334 పరుగులు చేశాడు. బంతితో 28 వికెట్లు తీసుకున్నాడు. గ్రీన్ %ఖూా (ఖూా% 2026)లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్‌కు కూడా ప్రాతినిధ్యం వహించాడు. 29 మ్యాచ్‌ల్లో 707 పరుగులు, 16 వికెట్లు తీసుకున్నాడు. అందుకే లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మినీ వేలంలో కామెరాన్ గ్రీన్ కోసం పోటీపడొచ్చు. గ్రీన్‌ను పొందేందుకు రూ. 14 నుంచి16 కోట్లు ఖర్చు చేసేందుకు రెడీ ఉన్నట్లు తెలుస్తోంది. బెంగళూరు, ముంబై, చెన్నై జట్లు కూడా ఢిల్లీ, లక్నో అవకాశాలను దెబ్బతీసేందుకు రెడీగా ఉన్నారు. కానీ, గ్రీన్ కోసం 5-7 కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి వారు ఇష్టపడరు. అయితే, ఢిల్లీ, లక్నో జట్లకు తమ జట్లను బలోపేతం చేయడానికి కామెరాన్ గ్రీన్ చాలా అవసరం. చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ సంజును సొంతం చేసుకోవడానికి ఆసక్తి చూపాయని అనేక మీడియా నివేదికలు పేర్కొన్నప్పటికీ, సంజు ఏ జట్టులో చేరడానికి ఆసక్తి చూపుతున్నాడనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు.

పింక్ ఆర్మీ 2026 మినీ వేలం ముందు సంజును విడుదల చేయవచ్చు, తద్వారా అతను వేలంలో చేరనున్నట్లు నివేదికలు వస్తున్నాయి. ఏ జట్లు ఆసక్తి చూపవచ్చు? సంజు శాంసన్ వయసు ప్రస్తుతం 30 సంవత్సరాలు. అతనిపై ఇప్పటికే చాలా జట్లు పోటీ పడుతున్నాయి. సంజు శాంసన్ మినీ-వేలంలోకి ప్రవేశిస్తే, ఢిల్లీ క్యాపిటల్స్ అతన్ని ఏ ధరకైనా కొనడానికి సిద్ధంగా ఉంది. ఎందుకంటే, గత సీజన్‌లో డీసీకి అక్షర్ పటేల్ నాయకత్వం వహించాడు. కానీ, ఢిల్లీ జట్టు ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించింది. ఇంతలో, ఢిల్లీ వికెట్ కీపింగ్ జట్టు (%ఖూా% 2026) కూడా బలహీనంగా ఉంది. అక్షర్ కెప్టెన్సీ కూడా సాధారణంగా నిలిచింది. సంజు రాక జట్టుకు భవిష్యత్ కెప్టెన్, బలమైన వికెట్ కీపర్, ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌ను అందిస్తుంది. ఢిల్లీతో పాటు, సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ కూడా సంజుపై ఆసక్తి చూపవచ్చు. కోల్‌కతా నైట్ రైడర్స్ కూడా శాశ్వత కెప్టెన్, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ కోసం వెతుకుతోంది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు మహేంద్ర సింగ్ ధోని వికెట్ కీపర్. కానీ, అతను 2026 లో పాల్గొంటాడో లేదో ఇంకా నిర్ధారించలేదు. అందువల్ల, ఎల్లో ఆర్మీ బ్యాకప్ ఆటగాడిని కలిగి ఉండాలని కోరుకుంటుంది.

# టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ ఎక్కడ? భారత్‌లో ఈ 5 నగరాల్లోనే మ్యాచ్‌లు!



2026లో జరగబోయే టీ20 ప్రపంచకప్ క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన వేదికల వివరాలు బయటకు వచ్చాయి. ఈ మెగా ఈవెంట్‌ను భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించబోతున్నాయి. ఐసీసీ త్వరలో అధికారిక షెడ్యూల్‌ను ప్రకటించనున్నప్పటికీ, అంతకుముందే బీసీసీఐ అధికారుల సమావేశంలో భారత్‌లో మ్యాచ్‌లు నిర్వహించే నగరాలను ఖరారు చేసినట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక వెల్లడించింది. 2026 : 2026లో జరగబోయే టీ20 ప్రపంచకప్ క్రికెట్ టోర్నమెంట్‌కు సంబంధించిన వేదికల వివరాలు బయటకు వచ్చాయి. ఈ మెగా ఈవెంట్‌ను భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించబోతున్నాయి. ఐసీసీ త్వరలో అధికారిక షెడ్యూల్‌ను ప్రకటించనున్నప్పటికీ, అంతకుముందే బీసీసీఐ అధికారుల సమావేశంలో భారత్‌లో మ్యాచ్‌లు నిర్వహించే నగరాలను ఖరారు చేసినట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక వెల్లడించింది. మొత్తం ఐదు భారతీయ నగరాల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ టోర్నమెంట్ ఫైనల్ ఎక్కడ జరగవచ్చు, ఏయే నగరాలు షార్ట్‌లిస్ట్ అయ్యాయి అనే వివరాలు తెలుసుకుందాం. 2026 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌ల నిర్వహణ కోసం బీసీసీఐ ఐదు భారతీయ నగరాలను షార్ట్‌లిస్ట్ చేసినట్లు సమాచారం. 2023 వన్డే ప్రపంచకప్‌తో పోలిస్తే ఈసారి తక్కువ నగరాల్లోనే మ్యాచ్‌లు నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబై నగరాలు టీ20 ప్రపంచకప్ వేదికలుగా ఖరారయ్యాయి. షార్ట్‌లిస్ట్ చేసిన ప్రతి వేదికలో ఆరు చొప్పున మ్యాచ్‌లు నిర్వహించడానికి బీసీసీఐ అధికారుల సమావేశంలో ఆమోదం లభించినట్లు తెలుస్తోంది. టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్ వేదికపై ఇంకా స్పష్టత లేనప్పటికీ, కొన్ని కీలక నిబంధనలను ఐసీసీ బీసీసీఐకి స్పష్టం చేసింది. ఒకవేళ శ్రీలంక జట్టు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తే, ఆ మ్యాచ్‌ను తప్పనిసరిగా కొలంబోలో ఆడాల్సి ఉంటుంది. ఒకవేళ పాకిస్థాన్ జట్టు ఫైనల్‌కు చేరుకుంటే, భద్రతా కారణాల దృష్ట్యా ఆ టైటిల్ పోరును న్యూట్రల్ వేదికపై నిర్వహిస్తారు. అంటే ఆ సందర్భంలో ఫైనల్ భారత్‌లో జరగకపోవచ్చు. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్‌కు చేరుకోకపోతే, ఫైనల్ మ్యాచ్‌ను షార్ట్‌లిస్ట్ చేసిన ఐదు నగరాల్లో ఏదో ఒక నగరంలో ముఖ్యంగా అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో నిర్వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ టోర్నమెంట్‌ను భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, శ్రీలంకలో కూడా మ్యాచ్‌లు జరగనున్నాయి. శ్రీలంకలో మూడు స్టేడియంలలో మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు, అయితే ఆ మూడు వేదికలు ఏవనేది ఇంకా స్పష్టం కాలేదు. ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ 2025కు ఆతిథ్యం ఇచ్చిన గువాహటి, విశాఖపట్నం, ఇండోర్, నవీ ముంబై వంటి స్టేడియాలకు టీ20 ప్రపంచకప్ 2026 నిర్వహణ అవకాశం ఇవ్వకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# మీ స్కిన్ గ్లో సీక్రెట్ ఏంటి సార్?.. ప్రశ్నించిన క్రికెటర్.. అదిరిపోయే ఆన్సరిచ్చిన మోదీ..



ప్రపంచకప్‌లో తొలిసారి చారిత్రక విజయాన్ని సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టు ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో మోదీ ఆట గురించే కాకుండా, వారి వ్యక్తిగత విషయాలు, టాటూలు, ఇన్‌స్టా అకౌంట్ల గురించి కూడా సరదాగా చర్చించారు. ఈ సమావేశంలో చోటు చేసుకున్న ఒక ఆసక్తికర సన్నివేశం అందరినీ నవ్వుల్లో ముంచెత్తింది. ప్రపంచకప్‌లో తొలిసారి చారిత్రక విజయాన్ని సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టు ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో మోదీ ఆట గురించే కాకుండా, వారి వ్యక్తిగత విషయాలు, టాటూలు, ఇన్‌స్టా అకౌంట్ల గురించి కూడా సరదాగా చర్చించారు. ఈ సమావేశంలో చోటు చేసుకున్న ఒక ఆసక్తికర సన్నివేశం అందరినీ నవ్వుల్లో ముంచెత్తింది. జట్టులోని టాప్-ఆర్డర్ బ్యాట్స్‌వుమెన్ హర్లీన్ డియోల్ ప్రధానిని ఉద్దేశిస్తూ మీ స్కిన్ గ్లో వెనుక ఉన్న సీక్రెట్ ఏంటి సార్ ? అని అడిగిన ప్రశ్నకు, ప్రధాని మోదీ ఇచ్చిన సమాధానంతో ఆ హాలు మొత్తం నవ్వులతో నిండిపోయింది. గత వారం నవీ ముంబైలో జరిగిన ఫైనల్‌లో సౌతాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి తొలిసారి ప్రపంచ టైటిల్‌ను గెలుచుకున్న భారత మహిళా క్రికెట్ జట్టు, కోచ్ అమోల్ మజుందార్, బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్‌తో కలిసి బుధవారం ప్రధాని నరేంద్ర మోదీని ఆయన నివాసంలో కలుసుకుంది. ఈ సందర్భంగా మోదీ చాంపియన్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "మీరు అద్భుతంగా ఆడారు. భారతదేశంలో క్రికెట్ అనేది కేవలం ఆట మాత్రమే కాదు, ఇది భారత ప్రజల జీవితంలో ఒక భాగం. క్రికెట్‌లో ఏదైనా మంచి జరిగితే, భారతదేశం సంతోషిస్తుంది. కొద్దిగా ఏదైనా పొరపాటు జరిగినా యావత్ దేశం బాధపడుతుంది" అని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ క్రీడాకారులతో సరదాగా మాట్లాడారు. ఈ క్రమంలో టాప్-ఆర్డర్ బ్యాట్స్‌వుమెన్ హర్లీన్ డియోల్ అడిగిన ఒక ప్రశ్న నవ్వులు పూయించింది. హర్లీన్ డియోల్ ప్రధాని మోదీని ఉద్దేశించి.. "సార్, నేను మీ స్కిన్‌కేర్ రొటీన్ గురించి అడగాలనుకుంటున్నాను. మీరు చాలా గ్లో అవుతుంటారు సార్" అని అడిగింది. ఈ ప్రశ్నకు అక్కడ ఉన్న ప్లేయరంతా బిగ్గరగా నవ్వారు. ప్రధాని మోదీ కొద్దిగా సిగ్గుపడుతూ తన కుడి చేతితో ముఖాన్ని దాచుకుంటూ కనిపించారు. "నేను ఈ విషయాల గురించి ఆలోచించను" అని నవ్వుతూ సమాధానం ఇచ్చి వెంటనే తన గ్లోకు కారణం దేశ ప్రజల ప్రేమ అని అన్నారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, ఆల్‌రౌండర్ దీప్తి శర్మతో కూడా ప్రధాని మోదీ ముఖ్యమైన విషయాలు చర్చించారు. "సార్, 2017లో మిమ్మల్ని కలిసినప్పుడు మేము ట్రోఫీతో రాలేదు. కానీ ఇన్నేళ్లుగా మేము కష్టపడిన తర్వాత ఈసారి కప్పును మీ దగ్గరకు తీసుకురావడం మాకు చాలా సంతోషంగా ఉంది. భవిష్యత్తులో కూడా మిమ్మల్ని తరచుగా కలిసి మీతో ఫోటోలు తీసుకోవడం మా లక్ష్యం" అని హర్మన్‌ప్రీత్ 2017 నాటి పరాజయాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రధాని మోదీ, టోర్నమెంట్‌లో బెస్ట్ ప్లేయర్?గా నిలిచిన దీప్తి శర్మను ఆమె చేతిపై ఉన్న హనుమాన్ టాటూ గురించి అడిగారు, అది సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే.

# టాస్ గెలిచిన ఆసీస్.. టీమిండియాకు మరోసారి బిగ్ షాక్..





గోల్డ్ కోస్ట్‌లోని కర్రారా ఓవల్ స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాల్గవ టీ20 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో నాలుగు మార్పులు చేసింది. అయితే భారత జట్టు మునుపటి మ్యాచ్ నుంచి ప్లేయింగ్ 11లో ఎటువంటి మార్పులు చేయలేదు. ఆతిథ్య జట్టు ఆడమ్ జంపా, గ్లెన్ మాక్స్వెల్, జోష్ ఫిలిప్, బెన్ ద్వార్షిస్‌లను ప్లేయింగ్ 11లో చేర్చింది. గోల్డ్ కోస్ట్‌లోని కర్రారా ఓవల్ స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాల్గవ టీ20 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో నాలుగు మార్పులు చేసింది. అయితే భారత జట్టు మునుపటి మ్యాచ్ నుంచి ప్లేయింగ్ 11లో ఎటువంటి మార్పులు చేయలేదు. ఆతిథ్య జట్టు ఆడమ్ జంపా, గ్లెన్ మాక్స్వెల్, జోష్ ఫిలిప్, బెన్ ద్వార్షిస్‌లను ప్లేయింగ్ 11లో చేర్చింది. భారత్ కుల్దీప్ యాదవ్‌ను విడుదల చేయగా, ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను తమ జట్ల నుంచి విడుదల చేసింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ 1-1తో సమంగా ఉంది. భారత జట్టు కుల్దీప్ యాదవ్‌ను విడుదల చేయగా, ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను తమ జట్ల నుంచి విడుదల చేసింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ 1-1తో సమంగా ఉంది. ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ ఇప్పుడు 20 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో టాస్ గెలిచాడు. ప్రతిసారీ బౌలింగ్ ఎంచుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రా అంతర్జాతీయ టీ20ల్లో 100 వికెట్లు చేరుకోవడానికి కేవలం రెండు వికెట్ల దూరంలో ఉన్నాడు. అతను 78 మ్యాచ్‌ల్లో 98 వికెట్లు పడగొట్టాడు.

## మల్టీప్లెక్స్‌లలో రిలీజ్ లేని 'హిట్-3'.. ఎక్కడంటే?

న్యాచురల్ స్టార్ నాని నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'హిట్-3' ఇప్పటికే సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు. అయితే, 'హిట్-3' చిత్రం ఒక ప్రాంతంలో కేవలం సింగిల్ స్క్రీన్స్‌లోనే రిలీజ్ కానుంది.హిట్-3 చిత్రాన్ని నార్త్ బెల్ట్‌లో మంచి అంచనాల మధ్య రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా హిందీ వర్షన్‌ను అక్కడ మల్టీప్లెక్స్‌లలో రిలీజ్ లేకుండా కేవలం సింగిల్ స్క్రీన్స్‌లో మాత్రమే రిలీజ్ చేస్తున్నారు. బాలీవుడ్ చిత్రం 'రైడ్-2' కూడా మే 1న వస్తుండటంతో ఆ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.ఇక 'హిట్-3' మూవీలో అందాల భామ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను వాల్ పోస్టర్ సినిమా బ్యానర్ ప్రొడ్యూస్ చేస్తోంది.




## సల్మాన్ ఖాన్ సినిమాలో కాజల్ అగర్వాల్ కు నిరాశ

ఈద్ సందర్భంగా విడుదలైన సల్మాన్ సినిమా 'సికందర్'సల్మాన్, కాజల్ మధ్య ఉన్న కీలక సన్నివేశం తొలగించిన మేకర్స్ బలమైన సందేశాన్నిచ్చే సన్నివేశాన్ని ఎందుకు తొలగిచారంటున్న నెటిజన్లు బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ఇటీవల నటించిన 'సికందర్' చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాలను అందుకుంది. వంద కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు సాధించి, ఇంకా థియేటర్లలో ప్రదర్శితమవుతున్నప్పటికీ... ఈ సినిమా కథనం, స్క్రీన్‌ప్లే పరంగా విమర్శకుల నుంచి పెదవి విరుపులు ఎదుర్కొంది. ఇదిలా ఉండగా, ఈ సినిమా నుంచి తొలగించిన ఓ కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సన్నివేశంలో అందాల భామ కాజల్ అగర్వాల్ కూడా ఉండటం విశేషం.ఆన్‌లైన్‌లో, ముఖ్యంగా ఎక్స్ వేదికలో ప్రత్యక్షమైన ఈ వీడియోలో, కాజల్ అగర్వాల్ పోషించిన పాత్ర తన సంకుచిత భావాలు గల మామగారు, భర్త పెట్టే ఇబ్బందులతో తీవ్ర నిరాశకు లోనై ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుంది. అయితే, అదే సమయంలో సల్మాన్ ఖాన్ పాత్ర ఆమెను కాపాడుతుంది. అనంతరం, జీవితం ఎంత విలువైందో వివరిస్తూ, ఆమె అత్తమామల ఆలోచనా విధానం మారాలని హితవు పలికేలా సంభాషణ సాగుతుంది.ఈ తొలగించిన సన్నివేశం ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న, బలమైన సందేశాన్నిచ్చే సన్నివేశాన్ని సినిమా ఫైనల్ కట్ నుంచి ఎందుకు తొలగించాల్సి వచ్చిందని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. "ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మహత్యల నివారణకు ఇలాంటి సన్నివేశాలు ఎంతో అవసరం. ఎంతో అందంగా చిత్రీకరించారు. సల్మాన్ చెప్పిన విధానం బాగుంది. దీన్ని ఎందుకు తొలగించారు?" అంటూ ఒక నెటిజన్ ట్వీట్ చేశారు.మరొక నెటిజన్, "ఈ సీన్‌ను ఎడిటింగ్‌లో ఎందుకు తీసేశారు? అని ప్రశ్నించారు. ప్రజలు చూడాల్సిన ముఖ్యమైన సన్నివేశం ఇది. ఎందుకింత పేలవమైన ఎడిటింగ్? అని అడిగారు. ఇలాంటి అభిప్రాయాలే మరికొందరు వ్యక్తం చేస్తూ, ఈ సన్నివేశం సినిమాలో ఉండి ఉంటే మరింత ప్రభావవంతంగా ఉండేదని వ్యాఖ్యానిస్తున్నారు.ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహించిన 'సికందర్' చిత్రం ఈద్ సందర్భంగా విడుదలైంది. ఇందులో సల్మాన్ ఖాన్, కాజల్ అగర్వాల్‌తో పాటు రష్మిక మందన్న, సత్యరాజ్, శర్మన్ జోషి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం ఈ తొలగించిన సన్నివేశంపై చిత్ర బృందం నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు.



## మరో కొత్త అవతార మెత్తిన అనసూయ



## 'కల్కి 2' రిలీజ్ గ్రహాలు అనుకూలించాలట!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి



సెన్సేషన్ క్రియేట్ చేసిందో మనం చూశాం. ఈ సినిమాను దర్శకుడు నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేయగా పూర్తి సైన్స్ ఫిక్షన్ మూవీగా అదిరిపోయే గ్రాఫిక్స్‌తో ఈ చిత్రం ప్రేక్షకులు ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాలో ప్రభాస్ భైరవ అనే పాత్రలో నటించిన తీరు అభిమానులను ఆకట్టుకుంది.కాగా ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉంటుందని చిత్ర యూనిట్ గతంలోనే వెల్లడించింది. దీంతో ఈ సినిమా ఎప్పుడెప్పుడు తెరకెక్కుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాపై తాజాగా దర్శకుడు నాగ్ అశ్విన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. 'కల్కి 2' చిత్రం రిలీజ్ కావాలంటే 3-4 గ్రహాలు అనుకూలించాలని గతంలో చెప్పాను. కానీ, ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ కావాలంటే ఏకంగా 7-8 అనుకూలించాలి అని నాగ్ అశ్విన్ అన్నారు.ఇక ఈ సీక్వెల్ చిత్రం పట్టాలెక్కాలంటే ప్రభాస్ ప్రస్తుతం కమిట్ అయి సినిమాలు పూర్తి చేయాల్సి ఉంది. ఇక 'కల్కి 2' సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు.